## బిబిఏ రిటెయిలింగ్ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించండి



జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

8లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 13, జులై 2023 | 16 పేజీలు


## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా

# నిరసనలు

### కేసీఆర్ దిష్టిబొమ్మను పోలీసుల కళ్లుగప్పి దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీకి భయపడి రేవంత్ రెడ్డి కేసీఆర్ అవినీతి పాలనపై మాట్లాడితే వక్రీకరిస్తున్నారు

కేసీఆర్ పాలనకు ఎక్స్‌పైర్ డేట్ దగ్గర పడ్డది

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రైతుల పట్ల చిత్తశుద్ధిలేని బిఆర్ఎస్ నాయకులు పిసిసి అధ్యక్షుడు విద్యుత్తు కొనుగోలులో అవినీతిపై మాట్లాడితే దాన్ని వక్రీకరించి రైతులను తప్పుదోవ పట్టించాలనే దుర్మార్గపు ఆలోచనకు, కేసీఆర్ అవినీతి పాలనకు నిరసనగా పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ముందు కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని, కాంగ్రెస్ అధ్యక్షడు కోమటిరెడ్డి నరేందర్ అన్నారు.

2లో..





### రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** వ్యవసాయానికి మూడు గంటల పాటు విద్యుత్ సరిపోతుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్ చేసిన వ్యాఖ్యల పట్ల నిరసన తెలపాలని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం రోజున నిరసన వ్యక్తం చేసి మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

2లో..



## సర్కార్ వరిధాన్యం.. దళారి వ్యాపారుల పాలు

60వేల క్వింటాళ్ల వరిధాన్యం అమ్ముకున్న వ్యాపారి

మిల్లు సీజ్ చేసిన అధికారులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్ర రైతాంగం పండించిన వరిధాన్యం ఖరీఫ్, రబీ సీజన్‌లలో వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల నుండి ప్రభుత్వ అనుబంధ సంస్థల నుండి కొనుగోలు చేస్తుంది. కొనుగోలు చేసిన ధాన్యంను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల కార్యాలయ అనుమతుల మేరకు ఒక్కొక్క మిల్లుకు ధాన్యం నిల్వలు కేటాయిస్తూ ఉంటారు. సిఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) కింద ఎసికెల ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. దీనికి భిన్నంగా హుజురాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ వ్యాపారి 2020-21, 2021-22 నాలుగు సీజన్‌లకు గాను, 60వేల క్వింటాళ్ల వరిధాన్యం ప్రభుత్వం నుండి తీసుకుని దూర ప్రాంతాలకు అమ్ముకున్న వైనం హుజురాబాద్ వరుణ్‌తేజ మిల్లులో వెలుగు చూసింది.

## ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏదైనా సాధ్యం



ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్

**వెల్గటూర్,ప్రభాతవార్త :** ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ పేర్కొన్నారు. 2లో...

## రామగుండంలో ఎస్ఐఎంఎస్ ఎవరిది విజయం..?

2లో..




## అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా



- శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఊరుకోం
- నేర చరిత్ర మానకపోతే పిడి యాక్ట్ - జగిత్యాల ఎస్పి ఎగ్గడి భాస్కర్

9లో..

# సర్కార్ వరిధాన్యం.. దళారి వ్యాపారుల పాలు

**మొదటి పేజి తరువాయి..**

పూర్తి వివరాల్లోకి వెళ్తే రైస్ మిల్లుల వ్యాపారంలో ఆరితేరిన శీల శ్రీనివాస్‌కు హుజురాబాద్‌లో రెండు రా రైస్‌మిల్లులు, ఒక పారాబాయిల్డ్ రైస్‌మిల్లు, నల్గొండ జిల్లా భువనగిరిలో ఒక రైస్‌మిల్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. సదురు వ్యాపారి మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డిలు ప్రభాకర్, సురేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎనిమిది మిల్లులలో ఆకస్మిక తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. శీల శ్రీనివాస్ అధికారులతో ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వారి వెంట ఉండి మహాలక్ష్మి మిల్లు, గోమాత మిల్లులలో అధికారులు తనిఖీలు చేసి, రికార్డులు పరిశీలించినప్పుడు వారి వెంట ఉన్న శీల శ్రీనివాస్ మధ్యాహ్న భోజన సమయంలో తన మూడోవ మిల్లైన వరుణ్‌తేజ ఇండస్ట్రీకి తాళాలు వేసుకుని, సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని అధికారుల కంటపడకుండా ఉడాయించిన సంఘటన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులను ఒక్కసారిగా కంగు తినిపించింది. కరీంనగర్ జిల్లాలోనే అత్యధిక 6(ఎ) కేసులు శీల శ్రీనివాస్ మిల్లులపై గత 10 సంవత్సరాలుగా నమోదై ఉన్నాయని, అయినప్పటికి జిలా ్ల పౌరసరఫరాల శాఖ అధికారులతో శ్రీనివాస్‌కు ఉన్న పరపతితో ఆయన మిల్లులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మూడు మిల్లులు యధావిధిగా నడుస్తున్నాయి. వరుణ్‌తేజ ఇండస్ట్రీ పేరున రెండు సంవత్సరాల కాలంలో సుమారు 60వేల క్వింటాళ్ల ధాన్యానికి సంబంధించిన బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. 60వేల క్వింటాళ్ల వరిధాన్యానికి 12కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతాంగానికి చెల్లించి రెండు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసింది. తెలివిగల రైస్ మిల్లర్ శ్రీనివాస్ ఆ సిఎంఆర్ వరిధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు, దూర ప్రాంతాల వారికి అమ్ముకుని క్యాష్ చేసుకునట్లు పౌరసరఫరాల శాఖ అధికారులే పేర్కొంటున్నారు. గత 15 సంవత్సరాలుగా శ్రీనివాస్ ప్రభుత్వ వరిధాన్యాన్ని అమ్ముకుంటూ, పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ రిసైక్లింగ్ చేసిన ఆ బియ్యాన్ని తిరిగి ప్రభుత్వ ఎస్‌డబ్ల్యూసి గోదాంలకు, ఎఫ్‌సిఐ గోదాంలకు, ప్రభుత్వానికి లేట్‌గా బియ్యం పెడుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికి అనేక మార్లు రేషన్ బియ్యంతో రిసైక్లింగ్ చేస్తూ పట్టుబడ్డ శ్రీనివాస్‌పై ప్రభుత్వ యంత్రాంగం పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. శ్రీనివాస్ అనారోగ్యంగా ఉన్ననంటూ, వరుణ్‌తేజ రైస్‌మిల్లు తనిఖీ చేయకుండా తాళాలు వేసుకుని వెళ్లిపోవడంతో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు అదే మిల్లును సీజ్ చేసి వెళ్లినట్లు తెలిసింది. శీల శ్రీనివాస్‌కు పలువురు అధికార పార్టీల నేతలు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల అండదండలు ఉండడం మూలంగా ఇంత దందా కొనసాగిస్తున్నాడని సర్కార్ సొమ్మును ప్రైవేట్ వ్యాపారులు నయా పైసా మిత్తి లేకుండా కోట్లాది రూపాయలు ఏళ్ల తరబడి వాడుకోవడంపై హుజురాబాద్ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లేఘించి అక్రమాలకు పాల్పడే రైస్‌మిల్లర్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చట్టాన్ని తీసుకుని చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి దందా అంతవర దాక ఆగదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోనే సుమారు 50కోట్ల రూపాయల మేర ప్రభుత్వ వరిధాన్యాన్ని పలువురు మిల్లర్లు వారి సొంతానికి వాడుకున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. జమ్మికుంట ప్రాంతంలో ప్రభుత్వ సిఎంఆర్ వరిధాన్యాన్ని మూడు, నాలుగు మిల్లుల యాజమాన్యాలు సుమారు 25వేల క్వింటాళ్ల వరకు ప్రభుత్వానికి మర ఆడించి ఎసికెల ద్వారా బియ్యాన్ని చెల్లించవల్సి ఉంది. అయినప్పటికి పౌరసరఫరాల శాఖ అధికారుల ఉదాసిన వైఖరి వల్ల సర్కార్ సొమ్మును దళారులుగా మారిన వ్యాపారులు దండుకుంటున్నారు.

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిన్నంటిన నిరసనలు

**మొదటి పేజి తరువాయి..**

**కరీంనగర్ టౌన్‌లో ...** దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి వందలమంది పోలీసులు రోప్‌లు వాటర్ క్యాన్‌లతో ఉన్నా, పోలీసుల కళ్ళు గప్పి ఎట్టకేలకు దగ్ధం చేశామని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా రుణమాఫీ చేయలేనోళ్లు, క్వింటాలుకు 5 నుండి పదికిలోలు కోతలు విధించినోళ్లు ఉచిత కరెంటు ప్రారంభించిన కాంగ్రెస్ చిత్తశుద్ధిపై మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పాలనకు ఎక్స్ పయిరడేటు దగ్గరపడ్డదని, ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నమ్మరని నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మడుపు మోహన్, బానోతు శ్రవణ్‌నాయక్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, గడ్డం విలాస్‌రెడ్డి, దన్న సింగ్, ఎండి చాంద్, పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**చిగురుమామిడిలో...** వ్యవసాయానికి మూడు గంటల పాటు విద్యుత్ సరిపోతుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్ చేసిన వ్యాఖ్యల పట్ల నిరసన తెలపాలని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం రోజున నిరసన వ్యక్తం చేసి మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ అవాక్కులు, చవాక్కులు పేల్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతుల కోసం మిషన్ కాకతీయ, కాళేశ్వరం ద్వారా సాగునీరు, రైతు భీమా, రైతు బంధు వంటి పథకాలతో నిరంతరం సేవల్ని అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజలు మరిచిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏదైనా సాధ్యం

**మొదటి పేజి తరువాయి..**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని విఎస్ఆర్ గార్డెన్‌లో బుధవారం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై ఎల్ ఎం కొప్పుల సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత ఆధ్వర్యంలో ఇంపాక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నైనా జైస్వాల్, మేధం చిరంజీవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని పట్టుదలతో విజయాలు సాధించవచ్చని అన్నారు. మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిపిస్తున్నారని, వారి శ్రమకు దగ్గ గుర్తింపు లభించేలా లక్ష్య సాధనతో ముందు కెళ్లాలని సూచించారు. మేధ చిరంజీవి మాట్లాడుతూ నేను పదవ తరగతి, ఇంటర్‌లో ఫెయిల్ అయ్యినప్పటికీ పట్టుదలతో చదివి అనేక విజయాలు సాధించి అమెరికాలోని అక్స్‌ఫర్డ్ లాంటి యూనివర్సిటీలో విద్యార్థులకు ఇంగ్లీష్‌పాఠాలు చెప్పానని గుర్తు చేశారు. లక్ష్య సాధనతో ముందుకెళ్లేటప్పుడు ఎన్నో అవరోధాలు వస్తాయని వాటిని అధిగమించి విజయం సాదించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యత దేనికీ లేదని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించడమే కాకుండా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేవారు అవుతారన్నారు. ఎల్‌ఎం కొప్పుల సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల స్నేహలత మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో మంచి జీవితాన్ని అనుభవించాలంటే విద్యార్థి దవ నుంచి మనసులో ఒక దృడమైన సంకల్పాన్ని ఏర్పరుచుకోవాలి ఎన్ని కష్టాలు ఎదురైన మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని మరువకుండా సాధన చేస్తుండాలని సూచించారు. దేవుడి ఆశీర్వాదంతో మా ఎల్‌ఎం కొప్పుల ట్రస్టు ద్వారా ప్రజలకు విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని మున్ముందు ట్రస్టు ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఇంపాక్ట్ కార్యక్రమానికి ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు దాదాపుగా 3 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు సర్టిఫికేట్లు భద్రపరుచుకోవడానికి ఎల్‌ఎం కొప్పుల సర్వీసు ఆర్గనైజేషన్ ద్వారా ఫైళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్, శరత్, ముత్యాల నాయుడు, మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, వివిధ కళశాలల ప్రిన్సిపల్స్, లెక్చరర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రామగుండంలో ఎస్ఐఎంఎస్ ఎవరిది విజయం..?

**- దశాబ్దాల కల సాకారం అయింది - ఎమ్మెల్యే ఖాతాలో పడింది**
**- కార్మికుల శ్రమతోనే సాధ్యపడింది - సింగరేణి సంస్థకే వన్నె తెచ్చింది**
**- రిజర్వేషన్ కోటాను పెంచాలని కార్మికుల విజ్ఞప్తి**

**గోదావరిఖని, ప్రభాతవార్త** రామగుండంలో ప్రభుత్వ పరంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు జరిగింది. ఇప్పుడు ఆ మెడికల్ కాలేజీకి (ఎస్ఐఎంఎస్) సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అని సింగరేణి సంస్థలో నూతన చరిత్రను నెలకొల్పింది. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ సంస్థ సహకారంతో నెలకొల్పిన ఈ మెడికల్‌కళాశాల ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు ఈ ప్రాంత ప్రజలు చెప్పాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతంలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి కార్మికులను భాగస్వామ్యం చేస్తూ దూర దృష్టితోనే ఈ నిర్ణయం తీసుకున్నారని భావించాల్సి వస్తుంది. ఎందుకంటే సింగరేణి కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్న ఈ కోల్‌బెల్ట్ ఏరియాలో ఒక మెడికల్ కాలేజీ అవసరమని భావించిన ముఖ్యమంత్రి సింగరేణి సంస్థ నుంచి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఆదేశించాడు. ఈ విషయాన్ని మనం దూర దృష్టిలో ఆలోచిస్తే సిఎం సింగరేణి కార్మికుల ఈ సింగరేణి ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలని భావించి సింగరేణి సంస్థ నుంచి 500 కోట్ల రూపాయలు కేటాయించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్‌ను ఆదేశించారు. ఈ మెడికల్ కాలేజీ సింగరేణి కార్మికులు సాధించిన లాభాలతో నిర్మించాలని భావించారు. అందుకే ముందుగా ఈ కళాశాలను సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అని నామకరణం చేశారు. ఇది గొప్ప ఆలోచన, ఇందులో ఇంకొక భాగస్వామ్యం చేసే విషయం ఏమిటంటే ఈ మెడికల్ కాలేజీ నిర్వహించే ఆసుపత్రిలో సింగరేణి కార్మికులకు ఒక ప్రత్యేక వార్డును కేటాయించాలనే ఆలోచన రావడంతోపాటు ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రతీ సంవత్సరం మెడికల్‌లో 5శాతం సీట్లు ప్రత్యేకంగా కేటాయించడం అన్నింటిని కలయికతో ఈ మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులు అనివార్యంగా భాగస్వామ్యం అయ్యారు. ఇన్ని అంశాలను కలిగి ఉంది ఈ మెడికల్ కాలేజ్. ఇదంతా రానున్న కాలంలో సింగరేణి కార్మికులకు భాగస్వామ్యం అంటే నిర్వహన బాధ్యతలు కాదు ఈ మెడికల్ కాలేజీ మాది అనే ఆలోచన కలిగించింది. కార్మికులు మాది కళాశాల అంటే ప్రభుత్వంలో కూడా మేము భాగస్వామ్యులం అని భావించడం. ఇంత భవిష్యత్ ఉన్న రామగుండం మెడికల్ కాలేజీలో రానున్న కాలంలో అవసరమైతే సింగరేణి ఆసుపత్రులను కూడా విలీనం చేయాలనుకుంటే చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక ఈ ప్రాంతంలో దాదాపు 50 నుంచి 60వేల మంది అసంఘటిత కార్మిక వర్గంతోపాటు కాంట్రాక్టు కార్మికులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా వేల సంఖ్యలో ఉన్నారు. భవిష్యత్‌లో ఈ మెడికల్ కాలేజీలో అనేక ప్రయోగాత్మక చికిత్స కూడా చేయాల్సి ఉంటుంది. ఏది ఏమైనా రామగుండం మెడికల్ కాలేజీ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఒక ఉన్నతమైన ప్రమాణాలతో ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ కావాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం ఆయనకు ఉన్న పొలిటికల్ లాబీని వినియోగించడం ఆయనకు రాజకీయ గురువు అయిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ లాంటి వారి సూచనలు, సలహాలు పాటిస్తూ ఈ మెడికల్ కాలేజీని సాధించడం ఇక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగా సాధించిన ఘనత అని చెప్పాల్సిన అవసరం ఉంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ లాంటి వారికి కార్మికులు కోరుతున్న, కార్మికుల పిల్లలకే కేటాయించిన రిజర్వేషన్ పది శాతం వరకు ప్రకటించాలని, కార్మిక వర్గంతోపాటు పలువురు ప్రముఖులు కూడా రాష్ట్ర మంత్రి కెసిఆర్‌ను కోరుతున్నారు.

# బిబిఏ రిటెయిలింగ్ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించండి

**మొదటి పేజి తరువాయి..**

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న, పూర్తి చేసుకోబోతున్న సీఈసీ, ఎంఈసీ, ఒకేషనలో కోర్సు విద్యార్థులకు డిగ్రీలో నూతనంగా ప్రవేశ పెట్టిన బిబిఏ రిటెయిలింగ్ కోర్సుపై అవగాహనను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌లకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర బోధన సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఎక్కువ కల్పిస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన బీబీఏ రిటెయిలింగ్ కోర్సులపై సిఈసీ, ఎంఈసీ, ఒకేషనలో ఇంటర్ మీడియట్ స్థాయి విద్యార్థులకు అవగాహనను కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బిబిఏ జనరల్, బిబిఏ ఈ కామర్స్ కోర్సులను గతంలోనే ప్రవేశపెట్టగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు ఎక్కువ అందించే దిశగా భారత ప్రభుత్వం బిబిఏ రిటెయిల్ కోర్సును ప్రవేశపెట్టిందని, దీనిని మొదటగా ప్రయోగాత్మకంగా ప్రభుత్వం సిటి కళాశాల, హైదరాబాద్‌లో ప్రవేశపెట్టగా విజయవంతమైందని, ఇప్పుడు పలు డిగ్రీ కళాశాలలో కూడా ఈ కోర్సును ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సు ద్వారా వారంలో మూడు రోజులు నేరుగా పాఠాలను బోదించగా మరో మూడు రోజులు క్షేత్రస్థాయిలో స్కిల్ కన్సల్టెన్సి విద్యనందిస్తుందని తెలిపారు. దీనికి రూ. 6వేలు మొదటగా స్టైఫండ్ కూడా అందించడం జరుగుతుందని, కోర్సు ముగిసిన తరువాత ప్లేస్‌మెంట్ మంచి ఉద్యోగాలు పొందే అవకాశాలు ఎక్కువని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సారార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఇతర బోదన సిబ్బంది సతీష్‌కుమార్, చంద్రమౌళి, లావణ్య పాల్గొన్నారు.

# ఇండ్లు మంజూరు అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం

**- మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు**

ఓదెల, ప్రభాత వార్త:



ఇండ్లు మంజూరు అయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు పేర్కొన్నారు. ఓదెల మండలంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణా రావు ఓదెల మండలంలోని అన్ని గ్రామాల్లో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక వారు పడుతున్న ఇబ్బందులు చూసి ఓదెల మండలంలోని ప్రతి ఒక్క ఊరు నుండి ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవసరమో వారిని గుర్తించి 3143 దరఖాస్తులతో కలిసి ఓదెల తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద మొత్తంలో బాధితులతో ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్ కార్యాలయం వద్ద డబుల్ బెడ్ రూమ్ అర్హులతో కలిసి ధర్నా చేసి అనంతరం మండలంలోని 3143 దరఖాస్తులను తహశీల్దార్ కె. రమేష్ కు మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు ఇండ్ల బాధితులు అలాగే కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికలలో సిఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ల హామీ నేరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఘోరంగా విఫలమైనారని విమర్శించారు. 9 సంవత్సరాలు పూర్తయిన ఒక్కరంటే ఒక్క పేదవాడికైనా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వలేదని, కానీ కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో, సిద్దిపేట అలాగే సిరిసిల్ల నియోజకవర్గాలలో వేలకు వేలు డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి అక్కడి ప్రజలకు ఇవ్వడం జరిగిందని అన్నారు. నేటికి గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళు మాత్రమే కనిపిస్తున్నాయే కానీ ఓదెల మండలంలోని అర్హులైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు కనీసం ఒక్కరంటే ఒక్క నిరుపేదకైనా తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేక పోయిందని ఇక్కడ ఎమ్మెల్యే దాసరి అలాగే పాలకుల వైఫల్యాన్ని ఆయన తప్పుపట్టారు. స్థానిక ఎమ్మెల్యే మానేరు పరివాహక ప్రాంతంలోని సహజ వనరులు అయినా ఇసుకను పెద్ద మొత్తం దోచుకుని పోవడం జరిగిందని, ఇసుక దోపిడి పై ఉన్న ద్యాస నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన లేకుండా పోయిందని ఈ సందర్భంగా అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇళ్ళు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తామని విజ్ఞన్న ప్రజలందరికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపాగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు, మేగోళం అబ్బయ్య గౌడ్, అంబాల కొమురయ్య, పుప్పాల శంకర్, అంకం రమేష్, రాగిడి రవీందర్ రెడ్డి, సంపత్, శంకర్, రాజయ్య, శ్రీనివాస్, రాజు, రాజేశం, రవి గౌడ్, సుమన్ రెడ్డి, రెడ్డి రజనీకాంత్, నది, కుమారస్వామి, శ్రీనివాస్, రవి, భాస్కర్ రెడ్డి, రాజేశం, వీరయ్య, రాములు, హరికాంత్, వినయ్, సంతోష్, రమేష్, గణేష్, మహేందర్ రెడ్డి, మనోజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో బుధవారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ వరంగల్ రహదారిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణ రైతుల అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతుందని అన్నారు. ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్ళీ చీకట్లోకి నెట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, మెట్పల్లి వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ దొంగల రాములు, శివారెడ్డి, సర్పంచ్ దాసరి భద్రయ్య, ఎంపిటిసి తిరుపతి, నాయకులు కుమార్, సంపత్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.50 లక్షల విలువగల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 6వ వార్డుకి చెందిన చింత రాజు వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 1.50 లక్షల విలువ గల ఎల్వోసిని రాజు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాజు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలగాని సత్యం, నీలి ప్రతాప్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల జిల్లా సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపిక

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ నందు జగిత్యాల జిల్లా సబ్ జూనియర్ త్రీ ఆన్ త్రీ బాస్కెట్ బాల్‌జిల్లా జట్లను ఎంపిక చేసామని డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమాని సీనియర్ ఉపాధ్యాయులు ఆనంద్‌రావు, భోగ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వప్రసాద్, నిరంజన్‌కుమార్, కృష్ణప్రసాద్, విద్యాసాగర్, వేణు, మంగ, సామంత్, శ్రీరామ్, హరీష్, దర్శికలు, అనిల్ పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారు హైదరాబాద్‌లో 15వ తేదినా జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. బాలుర చట్టం-టీం 1 హేమంత్ లక్కి రాం, సాయి శ్రీగ్నేష్, కార్తికేయ, టీం 2 సాకేత్, సాయికృష్ణ, ప్రభాస్, రిస్విక్‌తేజ, బాలికల జట్టు 1 సంజన, సహస్ర, హాసిని, సమీక్ష టీం 2 సహస్ర, సుధాన్వి, రోహిత, హాన్విక ఎంపికైనారని అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన భారాస పార్టీ

ఎండపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రాయపట్నం కోదాడ రాష్ట్ర రహదారిపై ఎండపల్లి మండల కేంద్రంలోని భారాసా పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బారాస పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులకు సరైన కరెంటు అందించలేక పంటలు పండక చేసిన అప్పులు తీర్చలేక చాలా మంది కర్షకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో భారాసా పార్టీ ఎండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శి సింహాచలం జగన్, పడిదం వెంకటేష్‌తో పాటు గాధం భాస్కర్, రేండ్ల కృష్ణ, మనం రమణయ్య, కొమ్ము సంజీవ్, మంతెనన భూమేష్, ఉప్పు రాజయ్య, మొగిలి జంపయ్య, సంగ్రామంలో, రెడ్డిమల్ల రాజేశం, బోయిని సంతోష్, మంథెన కుమార్, దేవి నరేష్, గౌరి చిరంజీవి, కోడి గంగయ్య, రేగుంట అంజయ్య, పడిదం నారాయణ, మంతెన సురేష్, సింగిరెడ్డి మహిపాల్‌రెడ్డి, చొప్పదండి లక్ష్మణ్, గొల్లపల్లి రాజు గౌడ్, భారాసా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్ రాయితీపై అవగాహన

మల్లాపూర్ – ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని సాతారాం గ్రామంలో సర్పంచ్ బొద్దు సుమలత రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం విలేజ్ బస్ ఆఫీసర్ గ్రామసభ నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఎన్నో వివిధ రకాల రాయితీలను ఆర్టీసి కల్పించిందని, మీ ఊరికి వచ్చే బస్సుల సమస్యలు కానీ, శుభకార్యాలకు కానీ తక్కువ ధరలలో ఆర్టీసి బస్సులను అద్దెకు పంపిస్తామని బస్సు వివరాలకై తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు అచ్చ చిన్నరాజం, సోషల్ మీడియా కన్వీనర్ బడే బాలగంగాధర్, మాజీ సర్పంచ్ జెడి ముత్యం, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**- ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్**

ముత్తారం, ప్రభాతవార్త.



యాదవులకు పలు విడతలుగా గొర్రెల పంపిణీ చేస్తూ... యాదవుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మండలంలోని పోతారం గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా హరిపురం, పోతారం గ్రామాలకు చెందిన బత్తుల కొమురయ్య, బత్తుల అనిల్ కుమార్, మేకల ఓదెలు, నెత్తెట్ల శ్రీనివాస్, కట్ల మల్లయ్య, నెత్తెట్ల సంతోష్, నెత్తెట్ల శంకరయ్య, బత్తుల శ్రీనివాస్, గోసుకుల రమేష్, చిన్నవేన శ్రీనివాస్, చెనవేన కుమారస్వామి, చెనవేన రవీందర్‌లకు ఒక్కొక్కరికి ఒక యూనిట్ చొప్పన మొత్తం 12 యూనిట్ల గొర్రెలను బుధవారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, మండల పశు వైద్యాధికారి అజయ్ కుమార్ తదితరులున్నారు.

## సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

శంకరపట్నం, ప్రభాత వార్త:



పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి రైతులను రెచ్చగొట్టడం విడ్డూరం అని మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని తాడికల్ గ్రామంలోని సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో బుధవారం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు ఉచిత కరెంటు ను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, మాజీ ఎంపిటిసి ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ పోలాడి సత్యనారాయణ రావు, కార్యకర్తలు దుర్గపు తిరుపతి, జనగాం శ్రీనివాస్, మొలుగూరు శ్రీనివాస్, నాంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :

భరణి నక్షత్రం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో బుధవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు మన్య సూక్తం, ఆయుష్యసూక్తంతో అభిషేకం, హోమం, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

# ఉచిత విద్యుత్‌పై సీబీఐతో విచారణ జరిపించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత విద్యుత్ పంపిణీ కోసం ప్రైవేట్ విద్యుత్ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం సీబీఐతో విచారణ జరిపించాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజులు అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు స్థానిక సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల పిలుపు మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 24గంటలు విద్యుత్ అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నుండి ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు భారీ మొత్తంలో నిధులను మళ్లించి అందులో నుండి కమీషన్లు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పోతుగంటి శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఏఏ.నయీం, కార్యదర్శులు తుపాకుల భాజన్న, మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, నాయకులు సత్యనారాయణ, రంజిత్, వెంకటేష్, రవీందర్‌రెడ్డి, రిజ్వాన్, లక్ష్మణ్, నరేష్, లింబాద్రి, జనార్దన్, ఆరీఫ్, సోహెల్, బారీ, సహదేవ్, భాస్కర్, శ్రవణ్, వెంకటేష్, సుధీర్, చిట్టిబాబు, రాజం, సాదిక్, జమీల్‌లు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో మాట్లాడిన మాటలను వక్రీకరించి కుట్రలకు తెరలేపిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2004వ సంవత్సరం నుండి ఉచిత విద్యుత్ రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ అందడం లేదని రేవంత్‌రెడ్డి అన్న మాటలను వక్రీకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, నాయకులు గంగాధర్, సత్యనారాయణ, తిరుపతిరెడ్డి, కృష్ణమాచారి, నవాబ్, మల్లేశం, రాజం, సంతోష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## జగిత్యాల ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల డిటివో వంశీధర్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా డిటివోగా నియమితులైన జి.వంశీధర్ ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలమొక్కను అందజేయగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఆషాఢ మాసం బోనాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల, నాయీబ్రాహ్మణ సంఘం, మాదాపూర్ కాలనీల ఆధ్వర్యంలో ఆషాఢం మాసం సందర్భంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పుర వీధుల గుండా శోభాయాత్ర అమ్మవార్లకు బోనాలు, ఒడి బియ్యం అందజేశారు. నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతల బోనాలు నిర్వహించారు. మాదాపూర్ కాలనీ వాసులు కాలనీలోని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్ బోనాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం విద్యార్థులు వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ గట్ల ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, కమిటీ సభ్యులు రవికిరణ్, చంద్రమోహన్, అంది శివప్రసాద్, అమర్‌నాథ్, చెట్‌పల్లి శంకర్, నాయీ బ్రాహ్మణ రాచకొండ పెద్దదేవయ్య, రాచకొండ రాజు, గంగాధర్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, రవి, శ్రీనివాస్, రమేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి ఆదాయం 4లక్షల 86వేలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని షిర్డీ శ్రీసాయిరామ భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీసాయిబాబా ఆలయంలో హుండీ లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 4లక్షల 86వేల 280 నగదు రూపంలో ఆలయానికి ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ పర్యవేక్షకులు రవికిషన్ దేవాలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చిదురాల భూమయ్య, చిలువేరి విద్యాసాగర్‌రావు, నిరా వ్రాహకులు వొద్దినేని పురుషోత్తంరావు, పోతని ప్రవీణ్, నాగభూషణం, లక్ష్మయ్య, బందారి రాజేశ్వర్, నీలి కాశీనాథం, ఎలిమెల రాంనారాయణ, సదుల ఇంద్రబాయి, కట్కూరి లింగయ్య, అశోక్, ఆడెపు ఆనంద్, మోహన్, హన్మయ్య, రాజరెడ్డి, శ్రీనివాస్, సేవా భక్తులు పాల్గొన్నారు.

## రేవంత్‌పై గర్జించి ఆగ్రహించిన గులాబి సేన

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎంతో సుభిక్షంగా ఉన్నారని, రైతులపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు పిలుపు మేరకు రేవంత్‌రెడ్డిపై గులాబి సేనా గర్జించి దిష్టిబొమ్మ దగ్ధం చేసి, రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యతిరేకిగా ముద్ర వేసుకొని, నేడు కరెంట్‌కు వ్యతిరేకమయిన మాటలతో మరోసారి తెలంగాణ వ్యతిరేకులుగా, తమ విషపూరిత మనోభావాలను బయటపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి, ఎఎంసీ చైర్మెన్ సౌజన్య, మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మాజీ ఎఎంసీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, అంజయ్య, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఎంజి.రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రఫీ, నాయకులు శంకర్, లింబాద్రి, మహిపాల్‌రెడ్డి, గంగాధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ ను కాంగ్రెస్ నాయకులు ముట్టడి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించారు. బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎస్సై శ్రీనివాస్ లేపి ధర్నాను విరవింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికాలో మీడియా కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి రేవంత్‌రెడ్డి పై లేనిపోని ఆరోపణ చేస్తున్నారన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని వారు గుర్తుచేశారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని మాటలు చెప్పిన తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాబోవు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణ చేస్తే ఊరుకునే పరిస్థితే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి మునీర్,ఎంపీటీసీ రావి,సదానందం,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గజనవేన సదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్,నాయకులు మాదాసి సతీష్,రనవేనా శ్రీనివాస్,బంగారు రమేష్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి,గోలి సుధాకర్,ముస్కు మధుకర్,కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## ఈటెల రాజేందర్‌ను కలిసిన నవీన్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మెన్‌గా నియమితులైన ఈటెల రాజేందర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ బుధవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులకు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

కోరుట్ల, ప్రభాతవార్త



రైతులకు వ్యతిరేకమైన పార్టీ కాంగ్రెస్ పార్టీయని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత కరెంటు అవసరం లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఎంత విశ్వాసంతో ఉందో తెలుస్తుందన్నారు. ఒక రైతుకు మూడెకరాలభూమి ఉంటే ఆ రైతు ఒక ఎకరాకు నీళ్లు పారించాలంటే గంట సమయం పడుతుందని, ఇలా మూడెకరాల భూమికి మూడు గంటల సమయం ఇస్తే సరిపోతుందని, వ్యవసాయానికి 24గంటలు కరెంట్ అవసరం లేదని తెలపడం కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల ఉన్న విశ్వాసం, విధానాలు అర్థమవుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు ఉచిత కరెంట్ ఊపిరిలాంటిదని, అట్టి కరెంట్ నిలిపివేయాలని మాడడం సరికాదన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తాండ్రియాల గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్ జన్మదిన సందర్భంగా సూర రాజవ్వ నిరుపేద కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన బీసీ సెల్ అధ్యక్షుడు బైకని మధు, సూర రాజవ్వల ఇల్లు పూర్తిగా పాడైపోగా ఇల్లు పైకి సరిపడా టార్పాలిన్ కవర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

----

# జగిత్యాల వార్త

## రేవంత్‌రెడ్డికి పిండ ప్రధానం చేసిన బిఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి రేవంత్ రెడ్డికి పిండ ప్రధానం చేశారు. తదనంతరం మాటా ్లడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతుల కొరకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందిస్తే ఓర్వలేక రేవంత్‌రెడ్డి 24 గంటల కరెంటు అవసరం లేదు రైతులకు అని మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానానికి నిరసనగా రేవంత్‌రెడ్డికి పిండ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు అంకం రాజేషం, కో ఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షుకూర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేరెళ్ల మహేష్, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపెల్లి ఆనందం, గ్రామ అధ్యక్షులు సరిపెల్లి రత్నాకర్, ఉప సర్పంచ్‌లు కోలాపురం రమేష్, పులి మనోహార్, నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండల వడ్రంగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల,ప్రభాతవార్త :

మండల అధ్యక్షులుగా కంచర్ల రాజమురళి, గౌరవ అధ్యక్షులుగా ఎల్లేశ్వరి రాజన్న, ఉపాధ్యక్షులుగా పొనగంటి ఆంజనేయులు, చొప్పదండి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శిగా అక్కపెల్లి నర్సింహాచారి, కార్యదర్శులుగా వేములవాడ లక్షణాచారి, బోగోజి శ్రీనివాస్, కోశాధికారిగా కంచర్ల రామస్వామి, కార్యవర్గ సభ్యులుగా పొనగంటి లక్ష్మణాచారి, గంగాధర రమణ, కాసర్ల సత్యనారాయణ, బసోజి రమేష్, కొత్తపెల్లి సత్యనారాయణ, కంచర్ల ఆంజనేయులు, కంచర్ల సత్యనారాయణ, ప్రచార ప్రతినిధులు, కంచర్ల మొగిలి, కంచర్ల రామచంద్రంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎక్స్‌గ్రేషియా సొమ్మును కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. జీవనోపాధి నిమిత్తం సౌది అరే బియా దేశానికి వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన వోజ్జల శ్రీనివాస్ భార్య వొజ్జల పద్మకు ఎక్స్‌గ్రేషియా చెక్కును కలెక్టర్ తన ఛాంబర్‌లో బుధవారం అందజేశారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన వొజ్జల శ్రీనివాస్ జీవనోపాధి నిమిత్తం సౌది అరేబియా దేశానికి వెళ్లిపనులు నిర్వహించుచుండగా ప్రమాదవశాత్తు మరణించిన కారణంగా ఎంబసి ఆఫ్ ఇండియా రూ.8,65,326/- ఎక్స్‌గ్రేషియా కింద మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. సొమ్మును సంబంధిత రెవెన్యూ అధికారుల నివేదికల ఆధారంగా సదరు వ్యక్తి భార్య అయిన వొజ్జల పద్మకు కలెక్టర్ చెక్కు అందజేశారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల్లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు దగ్ధం చేశారు. మడిపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, ఉప సర్పంచ్ పోశిని సత్యనారాయణ, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ యువ నాయకులు, సీనియర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వక్రీకరించినందుకు జగిత్యాలలో కాంగ్రెస్ ధర్నా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు రాయితీపై విత్తనాలు, పనిముట్లు, వంటలకు మద్దతు ధర కల్పించిన రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తును ఎత్తివేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ రాజకీయాలను దిగజారుస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారానికి నిరసనగా బుధవారం జగిత్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వినూత్నంగా ధర్నా చేపట్టారు. ఇందిరాభవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా, అంగడి బజార్ మీదుగా సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మకు పాడెకట్టగా శ్రేణులు పాడె మోస్తూ శవయాత్రను నిర్వహించి కరెంటు ఆఫీస్ ముందు దిష్టి బొమ్మకు హిందూ సాంప్రదాయం ప్రకారం దగ్ధం చేసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్, విజయలక్ష్మిలు మాట్లా డుతూ ఉచిత కరెంటు పేరుతో రూ.60 వేల కోట్లు అప్పులు చేసిన ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నేడుచేపట్టే సత్యాగ్రహ దీక్షను అడ్డుకోవడానికే రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి బిఆర్ఎస్ పార్టీ ఆందోళనలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం శోచనీయమన్నారు. ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టిన సంస్కృతి బిఆర్ఎస్ పార్టీదని విమర్శించారు. రైతుబంధు పేరుతో రైతులకు గత కాంగ్రెస్‌పార్టీ హాయంలో రాయితీలను కల్పించిందన్నారు. ఎన్నికల్లో కెసిఆర్ రైతులకు హామీ ఇచ్చిన లక్ష రుణ మాఫీ ఎగనామం పెట్టి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూ.60 వేల కోట్లతో నిర్మాణం కావాల్సి ఉండగా రూ.1.60 వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టుతో రైతులకు ఒరిగిందేమి లేదని లక్ష్మణ్ కుమార్, విజయలక్ష్మిలు విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగిన ధర్మిలా బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారనే నెపంతో పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరినాగభూషణం, బండ శంకర్, గాజంగి నందయ్య, దుర్గయ్య, నక్క జీవన్, జున్ను రాజేందర్, శ్రీరాముల గంగాధర్, గాజుల రాజేందర్, బొల్లి శేఖర్, పుప్పాల అశోక్, మోహిజ్, నేహాల్, అజర్, చాంద్‌పాషా, అల్లాల నరిత, చిట్ల లత, తోట నరేష్, బాపురెడ్డి పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పడాల జలేందర్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జలేందర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీది రైతు వ్యతిరేక ఆలోచనా విధానమని, రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం రేవంత్‌రెడ్డికి ఇష్టం లేదని, మొదటి నుండి రైతులను మోసం చేస్తూ వస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. ఉచితాలు వద్దని చెప్పే రేవంత్‌రెడ్డి వరంగల్ డిక్లరే షన్‌లో పెన్షన్లు పెంచుతామని ఎలా ప్రకటం చారని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3 గంటల కరెంటు ఇస్తుందని, మళ్లీ పాత రోజులు తెలంగాణకు వస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య, మార్కెట్ చైర్మన్ హను మండ్లు, చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ లింగారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు జలేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అశోక్‌రావు, గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు, యూత్ కన్వీనర్ రాంచందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పం చులు, ఉప సర్పంచ్లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డిపై మంత్రి కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రైతులకు రుణమాఫీ చేసింది, తడిసిన వడ్లను కటింగ్ లేకుండా కొన్నది కాంగ్రెష్ పార్టీ మాత్రమేనని, బిఆర్ఎస్ ప్రభుత్వం తాలు, తప్పా పేరుతో వడ్లు కటింగ్‌తో రైస్‌మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని, రైతుల మేలు కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. రైతుబంధు పేరుతో రైతులకు గత కాంగ్రెస్‌పార్టీ హాయంలో రాయితీలను కల్పించిందన్నారు. ఎన్నికల్లో కెసిఆర్ రైతులకు హామీ ఇచ్చిన లక్ష రుణ మాఫీ ఎగనామం పెట్టి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. కెటిఆర్ ఇకనైనా రేవంత్‌రెడ్డిపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని లేదంటే సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రేవెళ్ల సత్యనారాయణగౌడ్, చిర్ర గంగాధర్, పురంశెట్టి వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మణ్, ఉప సర్పంచ్‌లు హరికిరణ్, కొండ వెంకటేష్‌గౌడ్, రాజేశ్వర్, బిసి సెల్ అధ్యక్షులు కాశ గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వస్తం నారాయణ, కొమురయ్య, చిర్ర దిలీప్, వెవులమద్ది గంగాధర్, తడగొండ విజయ్, క్యాస సాగర్, టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓర్స విజయ్, రామడుగు తిరుపతి, రాకేష్, సరదర్ కుమార్, రవి ఆవుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పిలుపు మేరకు బుధవారం కొడిమ్యాల మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రైతు సంక్షేమం సాధ్యం. రైతులకి ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గతంలో కాంగ్రెస్ పార్టీ 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిందని కానీ ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వద్ద బిల్లులు వసూలు చేస్తుందని ఆ విషయమై పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను అధికార బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నం చేస్తుందన్నారు. రైతుల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని గ్రహించిన కెటిఆర్ ఈ విధంగా రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి పబ్బం గడుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, నాయకులు జమల్పూరి రాజేందర్, పాశపు కిషన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కంచర్ల రవి, కోగూరి లచ్చయ్య, మాజీ ఎంపి టిసి శంకర్, చొక్కాల నాగార్జున, సింగిరెడ్డి వినోద్‌రెడ్డి, కళ్యాణ్, సాయి, భార్గవ్‌రెడ్డి, నగేష్, ఆదిత్య, బత్తిని అనిల్, కాసారపు ప్రణయ్, గణేష్ పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# షాదీఖానా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

**-మెట్‌పల్లి మార్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో జరుగుతున్న షాధీఖానా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని మెట్‌పల్లి మార్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని బిడీ కాలనీలో జరుగుతున్న షాధీఖానా నిర్మాణ పనులను ఖుతుబోద్దిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాధీఖానా నిర్మాణ పనులను ప్రారంభించి సుమారు 7 నెలలు గడుస్తున్నప్పటికి పనులను పూర్తి చేయడం లేదన్నారు. పనులు ప్రారంభించే సమయంలోనే ఆరు నెలల్లో పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులు మాట ఇచ్చారాని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏడు నెలలు గడుస్తున్నప్పటికి పనులు అసంపూర్తిగానే కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా షాధీఖానా నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నప్పటికి పాలకులు నిర్లక్ష్యం కారణంగా పనులు నేటికి పూర్తి కావడం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్న నేపథ్యంలో పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. ఏన్నో ఏళ్ళుగా పోరాటం చేసి షాధీఖానా నిర్మాణం చేసుకుంటున్నపటికి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు నేటికి పూర్తి కావడం లేదని కేవలం ముస్లిం మైనార్టీలకు సంబంధించిన బిల్లులు ఎందుకు విడుదల కావడం లేదని ప్రశ్నించారు. వచ్చే మూడు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో అంతలోపే నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ముతిబుల్ రహమెన్, అబ్దుల్ నయిం, ఫెరోజ్, మదర్, రహీమోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కొరకు పథకాలను అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు పథకాలను అందిస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండలంలోని వంకాయ గూడెం గ్రామంలో మహిళా స్వశక్తి భవనం అంబాల్ పూర్‌లో నూతన పంచాయతీ భవనానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాలలో మహిళా సంఘాలను పటిష్టం చేసి మహిళా కుటుంబాలు ఆర్థికంగా ఇన్ని నిధులు సమకూరుస్తున్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిధులు విడుదల చేసి కుటుంబ ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కంట మైపాల్, సర్పంచులు గుర్రం లతా సంపత్, ముంజ వసంత వెంకటేశం, సర్పంచులు పురంఅధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, ఎంపిటిసి గాండ్ల తిరుపతి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన బీఆర్ఎస్,కాంగ్రెస్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాలమేరకు తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ చౌరస్తాలో రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు ,నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ గారి ఆద్వర్యంలో ,మన్నె0పల్లిలో ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,రామకృష్ణ కాలనీలో నుస్తులాపూర్ చైర్మన్ గుజ్జులరవిందర్ రెడ్డి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ కార్యాక్రమంలో రావుల రమేష్,యంపిటీసీ కొత్త తిరుపతి రెడ్డి ,మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,గుజ్జుల రవిందర్ రెడ్డి,నార్ల అశోక్ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆద్వర్యంలో సీఎం కేసీఆర్ ,కేటీఆర్ దిష్టి బొమ్మల దగ్ధం

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



టీపీసీసీ అద్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు మానకొం డూర్ నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో కేసీఆర్ ,కేటీఆర్ దిష్టి బొమ్మలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. తిమ్మాపూర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి అద్వర్యంలో సీయం కేసీఆర్,కేటీఆర్ బొమ్మలను దగ్ధం చేశారు. ఈసందర్బంగా పోలీసులకు కాంగ్రెస్ నాయకులు తోపులట జరిగింది .కాంగ్రెస్ నాయకులు పోలీస్‌లు దౌర్జన్యం సశించాలని నినదించారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్ యం డి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి అక్కడికి చేరుకొని నిరసన కారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు

# రైతులకు వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మల్లాపూర్ – ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24గం.ల విద్యుత్ పై పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు 24గం.ల విద్యుత్ అవసరం లేదు మూడు గంటల కరెంట్ సరఫరా సరిపోతుంది అని వాఖ్యానించిన రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ముద్దం శరత్‌గౌడ్, ప్రేమ్, డబ్బా రమేష్, క్యాతం సురేష్, క్యాతం జీవన్‌రెడ్డి పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఉయ్యాల లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, తిప్పర్తి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఓబులాపూర్‌లో...**



తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24గం.ల విద్యుత్ పై పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ మల్లాపూర్ మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో బస్టాండ్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, సురేష్‌రావు, ఒబులాపూర్ గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవి, సంగం శ్రీరాంపూర్ సర్పంచ్ పాలెపు దిలిప్, భూక్య రవినాయక్, గ్రామ శాఖ నాయకుడు షేక్ ముస్తాక్, పాతదాంరాజ్‌పల్లి అధ్యక్షుడు సుతారి రాజేంధర్, బద్దం నర్సా రెడ్డి, మెందు గంగారెడ్డి, తోట రాజరెడ్డి, ఎర్ర రమేష్, ఉత్కం హన్మంత్‌గౌడ్, సంజీవ్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, ఎడ్ల సురేష్, సుధాకర్, ఒబులాపూర్, సంగం శ్రీరాంపూర్, కొత్తదాంరాజ్‌ఫల్లి, పాతదాంరాజ్‌పల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బలగం తో కుటుంబ సభ్యుల కలయిక

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన మార్త చంద్రమౌళి రాజేశ్వరీ కుటుంబ సభ్యులు షష్టిపూర్తి ని పురస్కరించుకొని వారి కుమారులు మార్త వీరస్వామీ శంకర్‌లు వారి కుటుంబ సభ్యులందరిని వేడుకలకు ఆహ్వానించారు. మార్త చంద్రమౌళికి ఏడుగురు అన్నదమ్ములు ముగ్గురు సొదరులు కాగా వరందరిని ఆహ్వానించారు. చాలా సంవత్స రాలుగా కుటుంబ సభ్యులందరూ ఒకే వేదికపై ఏర్పాటు కాకాపోవడంతో బలగం దృశ్యంతో అందరిని ఒకే వేదికకు ఆహ్వానించడం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన కుటుంబ సభ్యులందరూ ఒకే వేదికపై హాజరై క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. షష్టిపూర్తిలో పాల్గొని విజయవంతం చేశారు. 150 మంది కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ధర్నాకు కాంగ్రెస్ సంఘీభావం

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నిరవధికంగా చేపట్టిన ధర్నాను కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాద్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, అందె మారుతి, డా.బెజ్జారపు శ్రీనివాస్, కొమ్ముల సంతోష్‌రెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, గంగోని క్రాంతికుమార్, రవీంధర్, ఉస్మాన్, హారీష్, రాజేష్, సంజీవ్, షకీల్ పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



ఆమెరికాలో సభలో మాట్లాడిన తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించడంపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నరి ్సంగరావు ఆదేశాల మేరకు పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందట కాంగ్రెస్ శ్రేణులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఉచిత విద్యుత్‌ను ప్రవేశపెట్టారాని దాని పెటెంట్ హాక్కులు కాంగ్రెస్‌కు చెందుతాయని కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులను తప్పుదొవ పట్టించేందుకు విద్యుత్ కొనుగోళ్ళలో జరిగిన అక్రమాలపై మాట్లాడి రేవంత్‌రెడ్డి వాఖ్యలను వక్రీకరించి క్షణికానందం పొందుతున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, అందె మారుతి, డా.బెజ్జారపు శ్రీనివాస్, కొమ్ముల సంతోష్‌రెడ్డి, పిడుగు తిరుపతిరెడ్డి, రా ంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, గంగోని క్రాంతి కుమార్, రవీంధర్, ఉస్మాన్, హరీష్, రాజేష్, సంజీవ్ ముఖ్యం, షకీల్, సురేష్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి దుప్పట్లు, రైస్ బ్యాగ్ అందజేత

మల్లాపూర్ – ప్రభాతవార్త :

కథలాపూర్ మండలంలోని తాండ్రియాల్ సర్పంచ్ గడిల గంగాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా, తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ఎన్నారై సౌదీ అధ్యక్షుడు గంగాప్రసాద్ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని వృధ్ధురాలికి దుప్పట్లు, రైస్‌బ్యాగ్‌ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లి మధు, ముద్దం శ్రావణ్, తిప్పనవేని నవీన్, బొండ్లరవి, కొడూరి బిక్షపతి, బండారి శివ, ఆకుతోట నర్సయ్య, మాట్ల అజయ్, తెడ్డు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

**-రైతుల కోసం పని చేసేది కేవలం బీఆర్ఎస్ పార్టీ**
**-రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
**-బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య**



కోనరావుపేట,ప్రభాతవార్త

రైతుల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీయే రైతుల వ్యతిరేకి అని రేవంత్‌రెడ్డి వాఖ్యలు రుజువైందనీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య పేర్కొన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా దేవయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇస్తున్న 24 ఉచిత కరెంట్‌ను ఓర్వలేక వాఖ్యలు చేయడం సరికాదన్నారు. కేవలం వ్యవసాయానికి ఉచితంగా 3 గంటల కరెంట్ ఇస్తే చాలనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను రైతుల పాక్షన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతుల సంక్షేమాన్ని ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ, రేపు ఓట్ల కోసం ఏ ముఖం పెట్టుకోని వస్తారని అన్నారు. రైతుల పక్షాపాతిగా పేరు తెచ్చుకున్న బీఆర్ఎస్ పార్టీ అయితే, రైతు వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులను ఓట్లు అడిగే నైతిక హక్కు కొల్పోయారని అన్నారు. ప్రజల్లో లేని కాంగ్రెస్ పార్టీ మొన్నటి రేవంత్‌రెడ్డి వాఖ్యలతో పూర్తిగా రైతులో విశ్వాసం కొల్పోయారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకవచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తున్న పార్టీ కేవలం బీఆర్ఎస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్,సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శయ్య, ప్యాక్స్ చైర్మన్ బండనర్సయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి,సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీయే రైతులకు ఉచితంగా కరెంట్ ఇచ్చింది

**-కోనరావుపేటలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం**

కోనరావుపేట,ప్రభాతవార్త



రైతులకు ఉచితంగా వ్యవసాయానికి కరెంట్ ఇచ్చింది కేవలం కాంగ్రెస్ పార్టీయే అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. బుధవారం పీసీసీ పిలుపు మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి, మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచితంగా కరెంట్‌ను అందజేశారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న అదరణ చూసి భయంపతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పేరు వింటేనే సీఎం కేసీఆర్‌కు కునుకు పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పాక్షపాతి పేరు తెచ్చుకుందని అన్నారు. రాబోయే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకువచ్చి, రైతు సంక్షేమం కోసం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందనగిరి గోపాల్‌రెడ్డి,గొట్టె రుక్మిణి, లింబయ్య, ప్రభాకర్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,ప్రకాశ్,సతీష్, మనోహర్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

వీర్నపల్లి, ప్రభాతవార్తః



నెలాఖరులోపు మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్‌జయంతి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం పర్యటించారు. కంచర్లలో మన ఊరు మన బడి పనులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం చేసిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత బావుసింగ్‌నాయక్‌తండా, వీర్నపల్లిలో పనుల పురోగతి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలో వెంటనే రహదారి విస్తరణ పనులు ప్రారంభిం చాలన్నారు. క్లియర్‌గా ఉన్న 1.2 కిలోమీటర్‌ల మేర రహదారి వెంబడి ఇళ్ల తొలగింపు చేపట్టాలన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాలు, నీటి సరఫరా పైపులను వేయాలన్నారు. ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమాన్ని సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం లేకుండా ఉద్యోగాలు రావని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, డీఈవో రమేష్‌కుమార్, ఆర్ అండ్‌బీ ఈఈ శ్యాంసుందర్, తహసీల్దార్ తఫజుల్, ఎంపీడీవో నరేష్, జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, ఎంఈవో రఘుపతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, సర్పంచులు దినకర్, సుజాత, ఉపసర్పంచి రవి పాల్గొన్నారు.

## రైతు బీమాకు రైతులు దరఖాస్తు చేసుకోండి

కోనరావుపేట,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమాకు అర్హులైనా రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ కోరారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జూన్ 18కు ముందు కొత్త పట్టా పాసు పుస్తకం పొందిన రైతులందరూ 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం,రైతు ఆధార్‌కార్డు కాపీ,నామిని ఆధార్‌కార్డు కాపీలతో వచ్చి సమీపంలో ఉన్న ఏఈవో దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలుంటే నేరుగా ఏఈవోను సంప్రదించాలని వెంకట్రావమ్మ పేర్కొన్నారు.

## డబుల్ బెడ్‌రూంలకు దరఖాస్తు చేసుకోండి

కోనరావుపేట,ప్రభాతవార్త

నిరుపేదలకు అందించే ప్రభుత్వం డబుల్ బెడ్ రూంల కోసం అర్హులైనా వారు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ రవికాంత్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని మల్కపేట,కోనరావుపేట,కనగర్తి, నిమ్మపల్లి, రామన్నపేట,జవహార్ తండా(వట్టిమల్ల) గ్రామాలకు చెందిన అర్హులనీ, ఈ గ్రామాల్లో గురువారం నుంచి దరఖాస్తులను వారం రోజుల పాటు స్వీకరిస్తామని అన్నారు. ఇల్లు లేని వారు బీపీఎల్ కుటుంబానికి చెందిన వారితో పాటు సొంత గుంట భూమి ఉన్న లబ్ధిదారులు మహిళల పేరుతో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రవికాంత్ పేర్కొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ బుధవారం విజయవంత అయ్యిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు.కేజి టు పీజీ ఉచిత విద్యను గాలి వదిలేసిందని అన్నారు. పిల్లలకు తక్కువ ఉన్నారన్న నెపంతో కొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ప్రవేటు,కార్పోరేట్ విద్యాసంస్థలకు విచ్చవిడిగా అనుమతిలిస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్ల కార్యదర్శి అంగూరి రంజిత్,నాయకులు వేణు, రోహిణి, శ్రీజ, అభిషేక్, శ్రావణ్, మధు, గణేష్, దొబ్బల ప్రవిణ్, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని వికాస్ డిగ్రీ, పిజీ కాలేజిలో మూడు వృత్తి విద్యా కోర్సులు ప్రారంబించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిజి కాలేజిలో ఉద్యోగ,ఉపాధి కల్పనయే లక్ష్యంగాఈ వృత్తి విద్య కోర్సులను ప్రారంబించుకోవడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల కోర్సులు,రెండు కోర్సులకు రెండు సంవత్సరాల తరగతులు,మూడో సంవత్సరం అప్రెంటిషన్ ఉంటుందని అన్నారు.విద్యార్ధులకు నూతన ఒరవడి సాంకేతికతను అందించడంతో పాటు ఉపాధి కల్పనలో ముందుంటుందని తెలిపారు.

## ఘన్ముకులలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఘన్ముకులలో విద్యుత్ పై పిసిసి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గ్రామ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సునీత మల్లారెడ్డి, ఎంపిటిసి సంజీవ రెడ్డి, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి తో పాటు నేతలు, కార్యకర్తలు హజరై రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు కోడిగుడ్ల అదనంగా బడ్జెట్ కేటాయించాలని అవసరమైన గ్యాస్ సబ్సిడి అందించాలని అన్నారు. వంట షెడ్లు,వంట పాత్రలు తదితర మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. ప్రమాద భీమా,పిఎఫ్ సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలని అన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. అక్రమ తొలగింపు అరికట్టి,బ్యాంకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురజాల శ్రీధర్, మోర అజయ్, పద్మ, బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్కములకు వేల కోట్ల బకాయిలు ప్రజలపై అధిక భారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ డిస్కములకు వేల కోట్ల బకాయిలను ప్రజలపై అధిక భారం వేస్తుందని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని చంద్రంపేట సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం సిఎం కేసిఆర్ దిష్టిబోమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను ఉద్దేశించి మాట్లాడిన మాటాలను అధికార పార్టీ నాయ కులు వక్రీకరించారని అన్నారు. విద్యుత్ డిస్కములకు వేల కోట్ల బకాయి పడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారం మోపడం ప్రజలంత గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర దేవరాజు,చిందం శ్రీనివాస్, రెడ్డిమల్ల భాను, మల్లే శం,వెంగల అశోక్, బాలకృష్ణ, సాని యా, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ వేములవాడలో విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దిలీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు ఫీజుల దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు పసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఉందన్నారు. అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైనా ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. త్రాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గొల్లుమంటుందన్నారు. మన ఊరు-మన బస్తీ - మన బడి నిధులు గుత్తేదారులు తూతూ మంత్రంగా మాత్రమే పనులు జరిగాయి కానీ ఎక్కడా సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడింది లేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందివ్వలేదన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ళ నుండి ఫీజు రీఎంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ 5,177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కనీసం విడుదల చేయడం లేదన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్ కళాశాలలు అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీ భవనాలు లేక అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. వాటికి నిధులు లేవని, లెక్చరర్స్, టీచర్లు లేరన్నారు. నాణ్యమైన భోజనం లేక ఫుడ్ పాయిజన్స్ అవుతున్న ఘటనలో కోకొల్లలుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్, లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఒక్క డీఎస్సీ ఇప్పటివరకు వేయలేదని, అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. అన్ని మండలాల్లో బంద్ విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల దిలీప్, పెంట మల్లికార్జున్, సావనపల్లి రాకేష్, నవీన్, ఆశు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.




## టెక్‌టైల్స్‌పార్కును సందర్శించిన విద్యార్థులు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం టెక్‌టైల్స్ పార్కు ఇండస్ట్రీ ట్రెనింగ్‌లో భాగంగా పార్కును సందర్శించిన ఐటిఐ గర్ల్స్ నిజామాబాద్ చెందిన ఐటిఐటి సిఐటిఎస్ శిక్షణ విద్యార్థుల ఫ్యాకల్టీ ఉమాదేవి సందర్శించడం జరిగిందని టెక్‌టైల్స్ పార్కు సంఘం అధ్యక్షులు అన్నదాస్ అనిల్ కుమార్ తెలిపారు. పార్కులో తయారవుతున్న వస్త్ర ఉత్పత్తిలను జూకి కుట్ల శిక్షణ కేంద్రాల వివరాలను తెలుపడం జరిగిందన్నారు. వస్త్ర రంగంలో మెలుకువలు నేర్పుటకు శిక్షనార్థులకు సందేహాలను నివృత్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కిరణ్, లక్ష్మీనారాయణ, బొద్దుల వేణు, రమణ, పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 41 లక్షల 40 వేలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు ద్వారా 41 లక్షల 40 వేలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల హుండీ లెక్కింపులో భాగంగా బుధవారం నిర్వహించిన లెక్కింపులో ఆలయంలో స్టోర్ నందు నిల్వ చేసిన నాణేలు(కాయిన్స్) వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో శ్రీరాజరాజేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు

**- బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు**



**మానకొండూర్, ప్రభాతవార్త :** గ్రామపంచాయితీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట జిపి కార్మికులు చేపడుతున్న సమ్మెకు బీజేపీ పార్టీ మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీలో పనిచేస్తున్న కారోబార్, బిల్‌కలెక్టర్, స్వీపర్స్, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్స్ వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, స్వీపర్లకు 15,600, బిల్‌కలెక్టర్లకు, కారోబార్లకు 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22570 వేతనంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీ సిబ్బందికి ప్రత్యేక గ్రాంట్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేదంటే జిపి కార్మికులు పరిష్కారం అయ్యేంతవరకు భారతీయజనతాపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పాని తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరెల్లి శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, బీజేవైఎం మండల అధ్యక్షుడు భాషాబోయిన ప్రదీప్‌యాదవ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, గ్రామపంచాయితీ సిబ్బంది, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పౌరస్మృతి.. దేశ భవితకు ప్రమాదకరం

**- మావోయిస్టు కేంద్ర,రాష్ట్ర కమిటీలు వ్యతిరేకిస్తూ లేఖ**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ఆలోచనలతో.. భారత జనాభాలో 8.6శాతం ఉన్న మూలవాసిల కోసం రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ రూపొందించిన దానిని వారి కోసం 1996లో పేస రూపొందించారు. వాటన్నింటిని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి సమాన పౌరచట్టాన్ని తేవడానికి కుట్రలు పొందుతున్నదని, రితూరాజ్ అవస్థి అధ్యక్షతన ఏర్పడిన 22వ లా కమీషన్ నడుం బిగించిందని, ఈ సమస్యపై ఏర్పడిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ జూన్ 14వ తేదిన ఒక ప్రకటన విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ దేశంలోని మూలవాసిల అస్తిత్వానికి ప్రమాదకరమైన ఉమ్మడి పౌరసత్వాన్ని మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల అధికార ప్రతినిధులు ప్రతాప్, శ్రీనివాస్‌లు వేరు వేరుగా పత్రికలకు విడుదల చేసిన రెండు ప్రకటనలో ఉమ్మడి పౌరసత్వాన్ని వ్యతిరేకించాలని, అన్ని వర్గాల ప్రజలను కోరారు. ప్రజాస్వామ్యం పేరుతో, సమానత్వం పేరుతో ఉమ్మడి పౌర చట్టాన్ని తేవాలని కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతుందని, దీని వెనుక హిందూత్వ శక్తుల కుట్రలు దాగి ఉన్నాయని మావోయిస్టు కమిటీలు ఆరోపించాయి. నిజమైన ప్రజాస్వామ్యం కోసం మత ప్రసక్తిలేని లౌకికత్వం కోసం, దోపిడి, పీడనలు లేని సమాజం కోసం, కుల, అనిచివేత, అసమానతల నుండి నిజమైన మహిళ సమానత్వం కోసం పోరాడాలని మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నేతలు ప్రతాప్, శ్రీనివాస్‌లు తమ లేఖల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. నిజానికి దేశ ప్రధాని కుట్రలు, కుతంత్రాలకు పూనుకోవడం దేశ భవితను అర్థం చేసుకుని పాలించడానికి 1995లో సరళ ముగ్దల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశం కేవలం రాజ్యాంగ పరమైన సలహా మాత్రమేనని, ప్రభుత్వం దానికి కట్టుబడి ఉండవల్సిన పనిలేదని, ఆ కోర్టే స్పష్టం చేసినట్లు మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి సైతం 44వ ఆర్టికల్ కింద ఇవ్వబడిన రాజ్యాంగ ఆదేశాలను ప్రభుత్వం అమలు జరపదని వారు తెల్పి చెప్పారు. భారత దేశంలో 700కు పైబడిన పైగా తెగలు ఉండడం, వాటిలో 75 శాతం తెగలు పివిటిజీలుగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. భారత హిందూ వివాహ చట్టం 1955, హిందూ వారసత్వ చట్టం 1986, హిందూ మైనార్టీ సంరక్షణ చట్టం 1956, హిందూ దత్తత, మనోవర్తి చట్టాలు, హిందూ, బౌద్ధ, సిక్కులకు మాత్రమే వర్తిస్తాయని ఆ చట్టాలలో ఆదివాసిలకు అది వర్తించవని పేర్కొనబడినట్లు మావోయిస్టులు ఉమ్మడి పౌరసత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. వారి సాంస్కృతిక, ఆచార, సాం ప్రదాయ నియమాలే, వివాహం, విడాకులు, దత్తత, ఆస్తిపంపకాలు, మహిళల హోదాల విషయంలో వర్తిస్తాయని వారి లేఖలో తెలిపారు. హిందువులుగా పరిగణిస్తూ వర్తమాన చట్టాలను అమలు చేస్తున్న చోట వారి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని మావోయిస్టులు వారి లేఖల్లో పేర్కొన్నారు. కేంద్ర పాలకవర్గాలు ఇప్పుడు



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

మందుకు తెస్తున్న ఉమ్మడి పౌరచట్టం వారి సంస్కృతిని చిన్నాభిన్నం చేస్తుందని, మిగతా ప్రజా సమూహాలకన్నమూలవాసి ప్రజల ఆచార సాంప్రదాయాలు వేరని, వారి జీవన విధానం రాజ్యాంగంలోని 243(యం) అధికారం కింద షెడ్యూల్ ప్రాంత పంచాయితీ విస్తరణ చట్టం 1986లో వచ్చిందని, అలాగే సాంప్రదాయ నియమాలకు భిన్నంగా ఎటువంటి పార్లమెంట్ చట్టాలు రాష్ట్ర శాసనసభ తీర్మాణం లేకుండా, రాజ్యాంగ అధికారం 371(ఎ) కింద వల్లవని పలు రాష్ట్రాలలో 317(జి) కింద ఉందన్నారు. సమాన పౌరచట్టం మూలవాసిలకు వర్తించదని మావోయిస్టులు వారి లేఖల్లో పేర్కొన్నారు. మన దేశ రాష్ట్రపతి ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్ముకు, పూర్వ రాష్ట్రపతి దళిత రామ్‌నాథ్ కోవింద్‌కు ఇటీవలే ఒరిస్సాలో హిందూ దేవాలయంలోకి ప్రవేశాన్ని అనుమతించలేదని, అవమానించారని మావోయిస్టులు వారి లేఖల్లో పేర్కొన్నారు. ఇప్పటికి మన దేశంలో బాబ్రి మస్జీద్ కూల్చివేత, రామమందిర నిర్మాణంతో పాటు, ఆర్టికల్ 370రద్దు చేసిన విషయాన్ని మావోయిస్టులు వారి లేఖల్లో గుర్తు చేసారు. దేశంలో కుల, మతాల సంకెళ్ల నుండి పీడిత ప్రజలను విముక్తి చేయాలన్న, మహిళలను సమానంగా చూడాలన్న దోపిడిలేని సమాజస్థాపన జరగాలన్న నిజమైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం వర్ధిల్లాలని మావోయిస్టులు వారి లేఖల్లో పేర్కొన్నారు. ఒకవైపు బడా కార్పోరేట్ వర్గాల నుండి, మరోవైపు హిందుత్వ మనువాదుల నుండి మనుగడ కోసం, అస్మిత కోసం, ఆత్మగౌరవంతో పాటు తమ అడవులపై అధికారం కోసం వారు జరుపుతున్న సమరశీల పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని మావోయిస్టు కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీల అధికార ప్రతినిధులు ప్రతాప్, శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. దేశ ప్రజలు భుజం భుజం కలిపి సమాన పౌరచట్టాన్ని ఓడించాలని వారు తమ లేఖలో వారు కోరారు.

## సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్ గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఈ సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. కేంద్రం కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని, రోజు రోజుకు దేశ ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేకనే కేంద్రం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అన్నారు.



# పారమిత విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** పారమిత విద్యాసంస్థలకు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డు ప్రధానం చేయబడిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలిపారు. పారమిత విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్ డెవలప్ మెంట్ను కేంబ్రిడ్జ్ యునివర్సిటీ లండన్, నిసా(నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్) వారు ఈ అవార్డును స్కిల్ ఎడ్యుకేషన్ను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించినందుకు గాను అవార్డును అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ అవార్డు ప్రధానోత్సవం ఫిట్జ్ కాలేజ్, కేంబ్రిడ్జ్లో బహుకరించారు. వారం రోజుల పాటు స్కూల్ లీడర్ షిప్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించిన కేం బ్రిడ్జ్ యూనివర్సిటీ చివరి రోజు జులై 9న అ అవార్డును పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు, డైరెక్టర్ రశ్మిత ప్రసాద్లకు ప్రధానం చేయడం జరిగిందని, ఈ బేస్ డ్ లర్నింగ్ పద్ధతి, నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ(ఎన్ఈపీ)ని అమలు చేయడం ద్వారా ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు దక్కిందని తెలియజేశారు. ఈ అవార్డును కేంబ్రిడ్జ్ యునివర్సిటీ ప్రొఫెసర్స్ డాక్టర్ గైదోజా డాక్టర్ ఫెర్నాండెజ్, నిసా ప్రెసిడెంట్ డాక్టర్ కుల్ భూషన్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారని అన్నారు. ఇంత అత్యున్నత పురస్కారం దక్కడంలో పారమిత విద్యార్థుల విజయాలు, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో సాధ్యమైందని తెలియజేసారు. పారమిత విద్యా సంస్థలు సర్వదా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి వారి సర్వతోముఖాభివృద్ధికి రెట్టింపు ఉత్సాహంతో పునరంకితం అవుతందని తెలియజేశారు.




## ఎమ్మెల్సీ ఎల్.రమణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి స్వర్గీయ ఎల్.గంగారాం (ఎల్జి రాం) చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,ఎంపి వెంకటేష్నేత, ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్, మాజీ ఎమ్మెల్సీ నారధను లక్ష్మణ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్గౌడ్, జెడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్రావు,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

# అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా

మొదటి పేజి తరువాయి..



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రజా జీవనానికి శాంతి భద్రతలకు విగాతం కల్పించే వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నారని జగిత్యాల ఎస్పి ఎగ్గడి భాస్కర్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మల్యాలలోని సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్కిల్ పరిధిలోని నేరాలు, కేసుల నమోదుతో పాటు పలు రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘాతో పాటు వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి అవసరమైతే పిడి యాక్ట్ కూడా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. గంజాయి, జూదం, మూఢనమ్మకాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ప్రమాదాలతో పాట నేరాల నియంత్రణకు నిర్వహిస్తున్నామని, ప్రజా భద్రతకు విఘాతం కల్పించే వారు ఎంతటి వారైనా వారిపై కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా సామాజిక శాఖలతో పరిష్కారం చేసుకోవాలని, ఘర్షణ వల్ల కేసుల పాలవుతారని, ప్రజల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు పోలీసులతో సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా మల్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది క్వార్టర్లను తో పాటు సిఐ క్వార్టర్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. జగిత్యాల డిఎస్పి ప్రకాష్, మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, మల్యాల ఎస్ఐ లు తీగల అశోక్ కుమారస్వామి, పెగడపల్లి ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.

## వేములవాడలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహన యత్నం

**- పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ నేతలకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ ఉచిత కరెంటు విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేసిన దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. అమెరికాలో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు రేవంత్రెడ్డి సమాధానమిస్తూ తెలంగాణలో 90 శాతం రైతులు సన్న, చిన్న కారు రైతులే ఉన్నారని తెలిపారని, 24 గంటల పేరుతో రైతులను మభ్యపెట్టే కంటే కోతలు లేకుండా రైతులకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తే బాగుంటుందని మాత్రమే అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. అంతేకాని ఎక్కడా ఉచిత విద్యుత్ ఇవ్వము, ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని ఎక్కడా రేవంత్రెడ్డి చెప్పలేదని స్పష్టం చేశారు. రుణమాఫీ అని, ఉచిత ఎరువులు అని నమ్మించి మోసం చేసి, తరుగు పేరుమీద రైతులను దోచుకుతింటున్న బిఆర్ఎస్ ఇచ్చిన మాట మీద నిలబడి ఒక్క సంతకంతో రుణమాఫీలు చేసి ఉచిత కరెంటు అందించిన కాంగ్రెస్ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమేనని, ఉచిత విద్యుత్కు పేటెంట్ హక్కు కాంగ్రెస్కే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ హామీకి కట్టుబడి ఉందన్నారు. రైతులను తప్పుదోవ పట్టించడానికే కేటిఆర్, బిఆర్ఎస్ ఇలాంటి చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నాయని, బిఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణలో రైతులు బిఆర్ఎస్ పార్టీని నమ్మరని వెంకటస్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్గౌడ్, ముడికె చంద్రశేఖర్, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, తోట లహరి, కూర దేవయ్య, బొజ్జ భారతి, గడ్డం రేణుక, వస్తాది కృష్ణగౌడ్, చిలివేరి శ్రీనివాస్గౌడ్, నాగుల మహేష్గౌడ్, గంటల ప్రకాష్, మెండే రాజు, దేవేంద్ర, తంగెళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్‌నగర్ అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిఆర్నగర్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ టిఆర్నగర్లో బుధవారం రూ.55 లక్షలతో సిసిరోడ్ల,డ్రైనేజి అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీదస్తులు అత్యధికంగా ఉన్న ప్రాంతం టిఆర్నగర్ అని,నాటి ఎన్టీఆర్ హాయంలో బీదస్తులకి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని,జీవో 58 కింద ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో 58 మందికి ఇటీవల పట్టాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.టిఆర్నగర్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని,టిఆర్నగర్లో వృద్ధాశ్రమం, బాల సదన్,బస్తీ దవాఖానా, పాఠశాల అభివృద్ధి మంచి నాణ్యతతో పనులు త్వరితగతిన జరుగు తున్నాయని అన్నారు.మరింత మందికి టిఆర్నగర్ నిజమైన అర్హులకు పట్టాల పంపిణీ కృషి చేస్తున్నామన్నారు.టిఆర్నగర్లో 160 మందికి పైగా డబుల్బెడ్ రూం ఇండ్ల కోసం ఎంపిక చేయడం జరిగింది అని అన్నారు.అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉన్నదని,జగిత్యాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎంపి,ప్రస్తుత ఎమ్మెల్సీ కవితను కుట్రతో ఓగగొట్టారు.గెలిచిన ఎంపిలు కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని అన్నారు.అన్ని కుల సంఘాలకు,ఆలయాలకు మజీద్, చర్చిలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ చాంద్పాషా,డిఈ రాజేశ్వర్, నాయకులు, కొండ శ్రీనివాస్, సుమన్, బాబా గౌడ్, విఘ్నేష్, కృష్ణమూర్తి, సురేశ్, సాయికుమార్, శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాకు డబుల్ బెడ్ రూం ఇంటిని ఎప్పుడు ఇస్తారు

**- నివాసం కోసం నరకం అనుభవిస్తున్న కుటుంబం - జిల్లా కలెక్టర్ గారు కనికరించాలని వేడుకోలు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం కనీస నివాసం లేక, నిర్మించుకోవటానికి స్థోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబాన్ని చూసి గ్రామస్థులు అయ్యో పాపం అని నిట్టూరుస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేస్తారనే ఆశతో ఇన్ని రోజులు ఎదిరి చూస్తున్నారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం పేద వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకపోవడంతో ఆశ నిరాశగా మారి బతుకు బారంగా గడుపుతూ వస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలా కష్టంగా ఉంటుందని, చీడ, విష పురుగులు ఇంట్లోకి రావడంతో భయంగా గడుపుతున్నామని కుటుంబ సభ్యులు ప్రభాత వార్తతో ఆరోపిస్తున్నారు. ఈ పేదింట్లో అయిదుగురు కుటుంబ సభ్యులు నివాసం ఉండాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. నిత్యం కూలి పని చేసుకోవడం, తగినంత ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఉన్న ఇద్దరు పిల్లలు ముల్కనూర్ మోడల్ స్కూల్లో చదువుకుంటున్నారని. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంత మంది ప్రజాప్రతినిధులు వచ్చినా మాలాంటి పేద వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకపోవడంతో బిక్కు బిక్కుమని గడుపుతున్నామని అంటున్నారు. ఇంత కఠిన పేదరికాన్ని అనుభవిస్తున్న ఈ కుటుంబానికి తగిన (గూడు) నివాసాన్ని ఇప్పించడంలో జిల్లా కలెక్టర్ గారు కనికరించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు

**- రైతుల పక్షపాతి సిఎం కేసీఆర్**
**- రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

రైతులకు మేలు చేసే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, రైతుల పక్షపాతి సిఎం కేసీఆర్ అని రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం స్థానిక బస్టాండ్ సమీపంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. రేవంత్ రెడ్డి రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ రైతుల మేలుకోరి రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు భీమా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతు వద్దకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల సర్వతో ముఖాభివృద్ధికి



నిరంతరం సిఎం కేసీఆర్ పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కౌన్సిలర్లు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా

**-సిఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ దానికి నిరసనగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెపు సారంగపాణి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... అమెరికాలో జరిగినటువంటి తాన సభలో కొంతమంది అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అందులోని కొన్ని వీడియో క్లిప్స్ ను కట్ చేసి చేసి కాంగ్రెస్ పార్టీ పై ఏ విధంగా బురద చల్లాలని ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నటువంటి ఈ కుట్రను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.సన్న, చిన్న కారు రైతులకు కనీసం మూడు గంటల నాణ్యమైన విద్యుత్ ను ఇవ్వాలి అన్న మాటలను చెప్పేసి టిఆర్ఎస్ మంత్రులు కేటిఆర్, హరీష్ రావు లకు 24 గంటలు కరెంటు ఇస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, మండల అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, పింగిళి రాకేష్, వంగ రామకృష్ణ, రామారావు, సతీష్ రెడ్డి, ఎగ్గని శ్రీనివాస్, బండి మల్లేశం, చిట్యాల శంకర్, శ్రీనివాస్, మహేష్, జగన్, పర్వేజ్, ప్రణయ్, బబ్బి, రమేష్, కనకయ్య, కిషన్ రెడ్డి, అస్గర్, పరమేష్, గడ్డి శ్రీనివాస్, రవీందర్ రావు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ అన్నారు. వీణవంక మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా వీణవంక మండల పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం కాంగ్రెస్ ఇంచార్జీ సంపూర్ణ మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించక పోతే రేపు ఏర్పడే మా ప్రభుత్వం లో కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పిసిసి మెంబర్ భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, యాదగిరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండల కేంద్రంలో పిసిసి అధ్యక్షుడి దిష్టి బొమ్మ దగ్ధం

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, బిఆర్ఎస్ నేతలు హజరై రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, పిఏసిఎస్ డైరెక్టర్లు కావ్య శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, బిఆర్ఎస్ నేత కొండల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 15న కొండగట్టుకు రాజ్యసభ సభ్యుడు, ఇద్దరు మంత్రుల రాక

**మల్యాల, ప్రభాత వార్త:**

సిఎం కేసీఆర్ కొండగట్టు ఆలయ అభివృద్ధికి కేటాయించిన 100 కోట్ల నిధులతో ఆలయ రూపురేఖలు మారిపోనున్నాయని, యాదాద్రి, వేములవాడ తరహాలో కొండగట్టులో మాస్టర్ ప్లాన్ తో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, దేవాలయాల అభివృద్ధిలో సిఎం కేసీఆర్ కృషి మరువలేనిదని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. ఈ మేరకు ఈనెల 15న ఉదయం 10.30 కి కొండగట్టులో తలపెట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు, రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్, రాష్ట్ర మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ రానున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తెలిపారు.

# గోపరపల్లిలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలో 23 లక్షల 50వేల సిసి రోడ్ల పనులను సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో రోడ్ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని త్వరగా వారి సహకారంతో ఎస్జిఎఫ్ నిధులు 23 లక్షల 50వేల రూపాయలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ బండి రవి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐ ని సన్మానించిన బిజెపి నేతలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎండి. ఆసిఫ్ ను బుధవారం జిల్లా బిజెపి నేత మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, ఇప్పలపల్లి సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్ లు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.



# పోలింగ్ కేంద్రాల మార్పిడి పై రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

**మల్యాల, ప్రభాత వార్త:**



ఎన్నికల కమీషన్ నూతన నిబంధనల మేరకు ఒకే చోట మూడు పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువ ఉన్న కేంద్రాలను గుర్తించి వాటిని మరొక చోట ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు వచ్చినందున మల్యాల మండలంలో 7 పోలింగ్ బూత్ లను అన్ని వసతులు కలిగిన చోటికి మార్పిడి చేసేందుకు బుధవారం మల్యాల తహశీల్దార్ సుజాత వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాలలో 3 కంటే ఎక్కువగా ఉన్న హైస్కూల్ నుండి రెండు పోలింగ్ కేంద్రాలను బాలికల హైస్కూల్ కు, లంబాడిపల్లి, నూకపల్లిలో గదులు వర్షానికి ఉరుస్తున్నందున, అక్కడే మరో గదులను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అంతేకాకుండా మ్యాడంపల్లిలో పాఠశాల వంట గది పక్కనే ఉన్న పోలింగ్ కేంద్రం అన్ని వసతులున్నా గదిలోకి మార్చుటకు, గుడిపేట అంగన్వాడీ కేంద్రం పేరుకు బదులు గ్రామపంచాయతీ కేంద్రంగా గుర్తించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 53 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఆయా గ్రామాలలో అన్ని వసతులతో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తహశీల్దార్ సుజాత తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, టిడిపి అధ్యక్షులు రామగిరి మునిందర్ పాల్గొన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

**మల్యాల, ప్రభాత వార్త:**



పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను అవమానించి, రైతులకు అందిస్తున్న విద్యుత్ సరఫరా పై అవమానకర వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ మల్యాల మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మల్యాల క్రాస్ రోడ్ వద్ద గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పిండ ప్రధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకుంటూ గ్రామాల పరిశుభ్రతలో ప్రధాన పాత్ర వహిస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి వివర్శించారు. బుధవారం ఆయన మల్యాల మండల పరిషత్ వద్ద పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రామగిరి, మునిందర్ కూడా సంఘీభావం ప్రకటించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలి

- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్
- ఆపరేషన్ ముస్కాన్ 9 నిర్వహణపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. జులై 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణపై పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్ టీమ్ పోలీసు అధికారులు, సిబ్బందితో తన కార్యాలయంలో డిసిపి వైభవ్ గైక్వాడ్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలని, గతంలో రెస్క్యూ చేసిన పిల్లల పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలని, 18 సంవత్సరాల లోపు బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాపులలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పని చేస్తూ పిల్లలు రోడ్లపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలల, ఫౌల్ట్రీ ఫామ్‌లలో పని చేసిన, మరే ఇతర ప్రదేశాలలో తప్పి పోయిన, వదిలి వేయబడిన పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం చేయాలని, చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగాభిక్షాటన, వెట్టి చాకిరి చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన



చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పి పోయిన, వదిలి వేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100కు, లేక స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని డిసిపి తెలిపారు.




## మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమి పూజ, వివిధ సిసి రహదారులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో దాసరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకమని, రైతులకు కరెంట ఉచితంగా ఇవ్వొద్దని అంటున్నారని అన్నారు. కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు పరిచి ప్రతీ కులానికి న్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి, ఎంపిపి బాలాజీ రావు, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, జూపల్లి సందీప్, ఎంపిటిసిలు అనిత, ఫకీర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్‌ను రద్దు చేయాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విచక్షణ లేనివని ఆరోపిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ 70 ఏళ్ల పాలనలో రైతులకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టేటి తెలంగాణ రైతులు ఎదగాలని 24గంటల ఉచిత కరెంట అధించిన ఘన సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, రైతు బంధు మండల అధ్యక్షులు, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్‌లు మేడగోని సతీష్, వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, మాజీ ఎంపిపి గొర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ అగ్గిమల్ల సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు నీలం పాపయ్య, మాదాసి రమేష్, నాయకులు చిలువేరి భూమయ్య, గాజె స్వామి, తాడూరి అంజయ్య, తాడూరి నారాయణ, రాంప్రసాద్, కాసిపేట మధునయ్య, కనవేన పోషాలు, కురకుల కొమురయ్య, గుర్రాల రవి, మాతంగి శంకర్, అగ్గిమల్ల కొమురయ్య తదితరులున్నారు.

## సిపి రెమా రాజేశ్వరీ చిత్ర పటానికి పాలాభిషేకం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ చిత్ర పటానికి మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన ప్రజలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల అల్లిపూర్ గ్రామంలో తాళం వేసిన ఓ ఇంట్లోని 11లక్షల నగదు, ఆరున్నర తులాల బంగారం, వెండి ఆభరణాలను దొంగలు దోచుకొని వెళ్లారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకొని కేసు ఛేదించాలని ఆదేశాలు ఇవ్వడంతో సిఐ క్రై జగదీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ విజయేందర్, పోలీసులు నిందుతున్ని పట్టుకొని సొమ్మును రికవరీ చేసి, నిందితున్ని అరెస్ట్ చేశారు. బాధితురాలు మాట్లాడుతూ తన భర్త సింగరేణిలో 30 ఏళ్లుగా పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందగా, వచ్చిన డబ్బులను దొంగిలించారని, పోలీసులు దొంగను పట్టుకొని ఇప్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ జగదీష్, ఎస్ఐ విజయేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిఐ క్రై జగదీష్‌కు సిపి రెమా రాజేశ్వరీ రివార్డును అందజేసి అభినందించారు.

## జిడికె ఓసిపి 5ని సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5ని హైదరాబాద్ రీజియన్ సౌత్ సెంట్రల్ జోన్ డిప్యూటీ డైరెక్టర జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిడిజిఎంఎస్) భూషణ్ ప్రసాద్ సింగ్ బుధవారం సందర్శించారు. ముందుగా ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్ ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఓసిపిలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. ఓసిపిల్లో ప్రమాదాల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట డిఎంఎస్ ఎస్.నాగేశ్వర్ రావు, సింగరేణి అధికారులు వివిధ విభాగాల జిఎంలు ఎస్‌డిఎం సుభానీ, కె.గురవయ్య, ఏరియా జిఎం చింతల శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్ తదితరులున్నారు.

## ఇప్పలపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా తాటి నాగరాజు

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి (రామకిష్టాపూర్) బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా తాటి నాగరాజును నియమించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తెలిపారు. మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నస్పూరి సదయ్య పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నాడని, కార్యకర్తలను తప్పుదోవ పటిస్తున్నాడని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలియజేయగా, సదయ్యను తొలగిస్తూ నూతన అధ్యక్షునిగా నాగరాజును నియమించినట్లు ఆయన తెలిపారు.

## ప్రమాద బీమా చెక్ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన దొంతరవేన సదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, అతని భార్య దొంతరవేన శంకరమ్మకు బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు 2లక్షల రూపాయలు మంజూరు కాగా బుధవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్ తదితరులున్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.
ఆగస్టు 12న ఛలో హైదరాబాద్ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ముత్తారం మండలంలోని పోతారం ఉన్నత పాఠశాల, దరియాపూర్ మోడల్ స్కూల్, లక్కారం ఉన్నత పాఠశాలలో, కార్యాలయాల్లో టిఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర కార్యదర్శి కుల్ల రాజేందర్ ఆధ్వర్యంలో పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. అబ్ నహీతో కబీ నహీ అనే నినాదంతో మొదలయ్యే ఈ రథయాత్ర జులై 22న పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశిస్తుందని, జులై 22, 23 తేదీల్లో పెద్దపల్లి జిల్లాలో జరిగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రలో జిల్లాలోని అన్ని డిపార్ట్‌మెంట్ల సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, నాగరాజు, రాజ్‌కుమార్, అంజయ్య, అయిలయ్య, అనిల్, శ్రీనివాస్, ఓంకార్, దేవేందర్, నాగరాజు, సదానందం, శ్రీనివాస్, కృష్ణమూర్తి, రమాదేవి, వెంకటేష్ తదితరులున్నారు.

## సెక్యూరిటీ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఆఫీస్‌కు భూమి పూజ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంకు ఎదురుగా 15లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సెక్యూరిటీ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ కార్యాలయంకు ఏరియా జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. సంస్థ ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి సంక్షేమం కోసం ఎంతైనా ఖర్చు చేయడానికి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని జిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ సివిల్‌రాధాక్రిష్ణ, సెక్యూరిటీ సిబ్బంది ఫిట్ సెక్రటరీ జాడి వెంకటి, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

# దేశంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## - బిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త:
దేశంలో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజల బడుగు బలహీన వర్గాల కష్టాసుఖాలు తెలిసిన పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ యేనని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మకర్ రెడ్డి అన్నారు. ఈమేరకు రాష్ట్ర పిసిసి పిలుపు మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ ఆద్వర్యంలో సబ్‌స్టేషన్‌వద్ద, జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలలో రైతులే సరియైన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్ర పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి తాన ఆహ్వానం మేరకు అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ మద్దతుదారులతో నిర్వ హిం చిన సమావేశంలో ఉచిత విద్యుత్ మీద వారు అడిగినప్పుడు రైతులు నూటికి ఎనబై శాతం మూడు ఎకరాల వరకు ఉన్నరైతులే ఇబ్బందులు లేకుండా మూడు గంటలు ఇచ్చిన సరిపోతుంది, ఎనిమిది గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తే సరిపోతుందన్నదానిని బిఆర్ ఎస్‌పార్టీ వక్రీకరించి ఉచిత విద్యుత్ అవసరం లేదని రేవంత్ రెడ్డి అన్నట్లు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఎకకాలంలో రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ అని రైతులందరికి తెలుసు అన్నారు. వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు రైతులు ప్రజలు మేదావులు ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్‌కు పట్టెం కట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, టౌన్ ఎస్‌సి సెల్ నాయకులు సంబోజి సునిల్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, నాయకులు మావురం రాములు, పెద్ది శంకర్, టౌన్ సోషల్‌మీడియా ఇంచార్జీ కునమల్ల రాజశేఖర్, కడారి శంకర్, కిసాన్ సెల్ నాయకులు బొడిగె తిరుపతి, వెల్మ రాజిరెడ్డి, అఖిల్,మునిగాల రాజేందర్, శ్రీకాంత్ పాల్గోన్నారు.

# రేవంత్ రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తే చాలు ముఖ్యమంత్రి కెసిఆర్ అనవసరంగా 24 గంటల ఉచిత కరెంటు వివిధ సంక్షేమ పథకాల పేరుతో ఉచితంగా ఇవ్వద్దని అమెరికా పర్యటనలో టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆద్వర్యంలో టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, రైతుబంధు సమితి మండల అద్యక్షులు జుపాక కరుణాకర్, మార్కెట్ డైరెక్టర్లు కొడిమ్యాల రాజేశం, బత్తిని తిరుపతి, శనిగారపు అనిల్‌కుమార్, గడ్డం మోహన్ రావు, సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్, పంజాల జగన్‌మోహన్ గౌడ్, చాడ శేఖర్ రెడ్డి, సైండ్ల కరుణాకర్, చంద్రారెడ్డి, కొత్తూరు నారాయణ, యూత్ మండల అద్యక్షులు ఆరెపల్లి ప్రశాంత్, బిసి సెల్ మండల అద్యక్షులు ఎడవల్లి మల్లేశం, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు ఎండి మోయిజ్, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు శనిగరపు అర్జున్, నాయకులు ఎండి అజీజ్, పెసరి రాజమౌళి, మాదం రమేష్, పెంటి శంకర్ ,కొడముంజ లేక రాజు, మినుకుల తిరుపతి, చంటి శ్రీనివాస్, రాగం లచ్చయ్య, కల్లపల్లి అనిల్, ఆసంపల్లి ప్రశాంత్, ముప్పిడిపల్లి ఆంజనేయులు, తదితరులు పాల్గోన్నారు.

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వక్రీకరించారంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

గంగాధర ప్రభాతవార్త:
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అద్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు వక్రరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని నిరసిస్తూ బుధవారం టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గంగాధర మండల కరెంట్ సబ్‌స్టేషన్ ముందు కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. తప్పుడు ప్రచారం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమానికి మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడి రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చన్న, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొర్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల యువ నాయకులు వొడ్నాల యుగేష్, ఉపాధ్యాక్షులు తోట కరుణాకర్, జిల్లా బిసి సెల్ కార్యదర్శి రుద్ర మల్లేశం, దొమకొండ మహేష్, దూలం లక్ష్మిరాజం, ముచ్చె శంకర్, పెద్దొళ్ల రాజేశం, పుల్కం నర్సయ్య, కముటం శ్రీనివాస్, వొడ్నాల వంశీ, ఆముదాల రోహిత్ రెడ్డి, తూంవినయ్,



శివ, చరణ్‌రావు, మంచాల రవి, కుమరాస్వామి, వెంకటేష్, హైమద్, ఆఖిల్, తదితరులు పాల్గోన్నారు.

# రేవంత్‌రెడ్డి వాక్యాలకు నిరసనగా పిండప్రధానం

గంగాధర ప్రభాతవార్త:
కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గంగాధర సబ్‌స్టేషన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో బుధవారం పిండ ప్రధానం చేసి పిట్టకు పెట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శన

ముత్తారం, ప్రభాతవార్త.
గ్రామ పంచాయతీ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండలంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు చేపడుతున్న నిరవధి సమ్మెలో భాగంగా బుధవారం 7వ రోజు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే అప్పటి వరకు నిరవధిక కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల మండల అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్, కారోబార్లు ప్రభాకర్, తుంగాని శంకర్‌తోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డలకు పెద్దన్నగా నిలుస్తున్న సిఎం కెసిఆర్

ముత్తారం, ప్రభాతవార్త.



కల్యాణ లక్ష్మి, షాదిముబార్ పథకాలతో పేదింటి ఆడ బిడ్డలకు సిఎం కెసిఆర్ పెద్దన్నగా నిలుస్తున్నాడని అడవీ శ్రీరాంపూర్ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ అన్నారు. మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఏగోళపు శిరీష సురేందర్‌ల వివాహం ఇటీవల జరుగగా, వారికి బుధవారం సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ మ్యారేజ్ సర్టిఫికేట్‌ను అందజేశారు. కల్యాణ లక్ష్మి పథకం మొదలైనప్పటి నుంచి నేటి వరకు 100 మ్యారేజ్ సర్టిఫికేట్లను ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, వార్డు సభ్యులు కొట్టె ఉపేందర్, చొప్పరి శింకు, నిమ్మతి రవి, చంద్రమౌళి, రాజు తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా బ్రాంచి పోస్టుమాస్టర్ పదవి విరమణ

చొప్పదండి ప్రభాతవార్త:



మల్లాపూర్ బ్రాంచి పోస్టుమాస్టర్ సింహచలం అనంతస్వామి పదవి విరమణ వేడుకలను చొప్ప దండి పట్టణంలోని ఎఎస్ మినిఫంక్షన్‌హల్‌లో బుధ వారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హజరైన పలువురు అథితులు అనంతస్వామి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా అనంతస్వామి స్వరూప దంపతులను చొప్పదండి సబ్ పోస్టు ఆఫీస్ పరిధిలోని పోస్టల్ అధికారులు ఉద్యోగ సిబ్బంది పలువురు ఆత్మీయులు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా అనంతస్వామి మాట్లాడుతూ 46 సంవత్సరాలు తన ఉద్యోగజీవితం కొనసాగిందని ఈ ఉద్యోగం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు. ఇటీవలచొప్పదండి నుండి హుస్నాబాద్‌కు బదిలి అయిన పంగ అంజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పి. చంద్రమోహన్, చొప్పదండి ఎస్‌పిఎం రమేష్, హుస్నాబాద్ ఎస్‌పిఎం అంజయ్య, పోస్టల్ అసిస్టెంట్ రాజశేఖర్, మెయిల్ ఓవర్ సీర్స్ శేఖర్, మల్లేశం, మల్లాపూర్, ఖమ్మరిఖాన్ పేట సర్పంచ్‌లు గందం నారాయణ, గుజ్జుల రామకృష్ణరెడ్డి, జిడిఎస్ జూనియర్ సెక్రటరీ ఎన్. సుధాకర్,డిపిఎం డి. లచ్చయ్య, చొప్పదండి ఎస్ఓ పరిధిలోని డిపి ఎమ్‌లు, ఎబిపిఎంలు తదితరులు పాల్గోన్నారు.

## గొర్రెల పెంపకందారుల సంఘం అద్యక్షునిగా సందేవేణి తిరుపతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి, సాంబయ్యపల్లి గ్రామాల ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహాకార సంఘం లిమిటెడ్ (యాదవ సంఘం) అద్యక్షునిగా సందేవేణి తిరుపతి ఎన్నికయ్యారు. ఈ మేరకు పాలక వర్గ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా కావ్య అద్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యాక్షులుగా రేశవేణి ఐలయ్య, కార్యదర్శిగా ఆవుల ఐలయ్య, డైరెక్టర్లుగా వెల్పుల నర్సయ్య, వెల్పుల రాములు, ఆవుల కొముదయ్య, సందేవేణి నర్సయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, కాట్నపల్లి ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సాంబయ్యపల్లి ఉపసర్పంచ్ కాల్వరమ్యశ్రీ అనిల్‌కుమార్, సభ్యులు సందేవేణి పొచయ్య, సందేవేణి నర్సయ్య, రేశవేణి కొమురయ్య, వెల్పుల సంపత్, ఆవుల కనుకయ్య, రేశవేణి లచ్చయ్య, తదితరులు పాల్గోన్నారు

## ఘనంగా పోచమ్మ బోనాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని బిసి కాలనీలో పద్మశాలి సామాజిక వర్గం ఆద్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్బంగా పలువురు మహిళలు బోనాలను సాంప్రదాయ బద్దంగా పసుపు, కుంకుమ వెప రిల్లలతో అలంకరించి గండదీపం వెలిగించి మహిళలు నెతిపై బోనాలను ఎత్తుకుని శోభయాత్రగా పట్టణంలోని పురవీదులగుండా వెళుతూ ఉండగా బైండ్ల వాయిద్యాలతో పోచమ్మ దేవున్ని స్మరించుకుంటూ ఆలయం వరకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పద్మశాలి కుల పెద్దలు మహిళలు పాల్గోన్నారు..

# ఉచిత విద్యుత్ కు ఆజ్యం పోసిన నాయకుడు వైయస్...

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్



*చందుర్తి, ప్రభాతవార్త :*

ఉచిత విద్యుత్‌కు ఆజ్యం పోసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కుటుంబ మహా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పోచమ్మ తల్లికి డప్పు చప్పుళ్లతో బోనాలు సమర్పించారు. అనంతరం స్థానిక పెరిక సంఘం భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాలతో ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారం అయిందని అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురయ్యారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ దేశంలో బిజెపి ఇచ్చిన హామీలన్నింటిని మరిచిపోయి ప్రజలను మోసం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలని పిలుపునిచ్చారు. మెట్ట ప్రాంతమైన చందుర్తి మండలానికి శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తీసుకువచ్చినఘనత దివంగత వైయస్సార్‌ది అని గుర్తు చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించిన బిఆర్ఎస్ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. 24 గంటలు ఉచిత నాణ్యమైన విద్యుత్ అందజేస్తామంటున్న టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చివరి వరిపంట పొట్ట దశలో ఉండగా కరెంటు కోతలు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 60 వేల కోట్ల రూపాయలు విద్యుత్ బకాయిలు ఉందని, రాష్ట్ర ప్రభుత్వం డిస్కములను పూర్తిగా ముంచేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ పూర్తిగా వైఫల్యం చెందారని, మండలానికి కాళేశ్వరం నీళ్లు గోదావరి నీళ్లు రాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మండలంలో 55 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అబద్దాలు చెబుతున్నారని కేవలం 18 ఎకరాలకు మాత్రమే సాగునీరు వచ్చిందన్నారు. సాగునీటి సంకల్పం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని తాలు తప్ప పేరుతో క్వింటాల్‌కు దాదాపు 5 కిలోల వరకు దోపిడీ చేసిందన్నారు. మండలంలో చందుర్తి సనుగుల కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 6000 సంచుల ధాన్యం బస్తాలు తరుగు తీశారని ఇది పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే వైఫల్యమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చత్తీస్‌ఘడ్ మాదిరిగా 2500 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయలకే సిలీండర్ అందజేస్తామన్నారు. రైతు భరోసాతో 15 వేల రూపాయలు రైతుకు ఆర్థికసాయం అందజేస్తామని అలాగే అన్ని పంటలకు మద్దతు ధర అందజేస్తామన్నారు. గతంలో డబుల్ బెడ్‌రూంలపై తాను చేసిన సవాల్‌ను స్వీకరించకపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు తెస్తుంటే టిఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం చేస్తుందన్నారు. టిఆర్ఎస్ భవన్ నిర్మాణం కోసం హైదరాబాదులో 50 కోట్ల విలువైన భూమిని చౌక ధరకే కొట్టేసారని రాష్ట్రంలో భూదోపిడీ జరుగుతోందని అన్నారు. ప్రజల కష్ట కాలంలో తాను వెంట ఉన్నానని రావుల గెలిస్తే మనకు ఏమీ రావన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపిటిసిలు పులి రేణుక సత్యం, మ్యాకల గణేష్, ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ అంచ సుమ శ్రీహరిరెడ్డి, కోనరావుపేట వేములవాడ అర్బన్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, పిల్లి కనకయ్య, వకుళాభరణం శ్రీనివాస్, డిసిసి కార్యదర్శులు గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మధు, యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలకృష్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భీమరాజు కళ్యాని కనకరాజు, ముస్కు పద్మ, మల్లారెడ్డి, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



*చందుర్తి, ప్రభాతవార్త :*

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విద్యుత్ సరఫరా, రైతులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆదేశాల మేరకు చందుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పుడిప్పుడే వ్యవసాయాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం గాడిలో పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని ఇవన్నీ నిరంతరం కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఎల్లయ్య, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, ఫ్యాక్స్ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు లక్ష్మీనారాయణ, ఎంపిటిసి రమేష్‌రావు, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు బైరగోని రమేష , ఈర్లపల్లి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము రమేష్, శ్రీనివాస్, మల్లయ్య, అనిల్ రాజు, కిరణ్ సతీష్, బాల్‌రెడ్డి, ప్రసాద్, కొండ లక్ష్మణ్, ఫ్యాక్స్ డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ మారం కుమార్ జన్మదిన వేడుకలు

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకులు మారం కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఆయన నివాసంలోఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ మారం కుమార్ మంచి వ్యక్తి అని కొనియాడారు. ప్రజా సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలను పరిష్కారం చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ ధర్నా...

**వేములవాడ, ప్రభాతవార్త :**



రైతులకు 24 గంటలు ఇచ్చే ఉచిత విద్యుత్‌పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన విరుద్ధ ప్రకటనలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు వేములవాడ నియోజక వర్గస్థాయి ధర్నా కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించ నున్నారు. తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ మేరకు బుధవారం నియోజకవర్గస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ నేటి ధర్నాలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీ, కౌన్సిలర్స్, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఫ్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సెస్ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు, మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వేములవాడ వార్త

# రైతులు బాగుపడుతుంటే చూసి ఓర్వలేకపోతున్న రేవంత్‌రెడ్డి...

## - బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*రుద్రంగి, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతులు బాగుపడుతుంటే చూసి రేవంత్‌రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య అన్నారు. ఉచిత విద్యుత్ పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో ఇందిరాచౌక్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడిన విధంగా రైతులకు మూడు గంటల విద్యుత్ అందిస్తామని మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మాటలకు ఎవరూ మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, కోఆప్షన్ సభ్యులుజమీల బేగం, నాయకులు గంగం మహేష్, కొమిరె శంకర్, సుందర్ నాయక్, చెప్యాల గణేష , దయ్యాల నారాయణ, కాదాసు లక్ష్మణ్, దాసరి గంగరాజం, తలారి నర్సయ్య, నర్సయ్య, గొల్లెం నర్సింగ్, అంబటి రాములు, పూదరి శ్రీనివాస్, గెంటె ప్రశాంత్, తర్రె గంగారెడ్డి, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*వేములవాడ, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద పట్టణ, రూరల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి పాల్గొని మాట్లాడుతూ రైతును రాజుగా చూడాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారని, ఐతులకు 3 గంటల ఉచిత్ విద్యుత్ చాలని 24 గంటలు ఉచిత విద్యుత్ అవసరమా అన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వారి అహంకారానికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ రైతాంగంలో అనేక మార్పులు సంస్కరణలు చేశారని రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నారని, ఉచితంగా ఎరువులు పంపిణీ, రైతుభీమా వంటి పథకాలు తీసుకువచ్చి దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేని విధంగా రైతుల సంక్షేమం కోసం కాళేశ్వర ప్రాజెక్టు తీసుకువచ్చి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషితో 55 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు ఎక్కువగా పంటలు దిగుబడి వచ్చే విధంగా చేసుకోవడం జరిగిందన్నారు. ఒక కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే మిగతా రాష్ట్రాలలో గెలుస్తామని అనుకోవడం కాంగ్రెస్ పార్టీ యొక్క అపోహ అని ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రైతాంగం తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో సరైన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, రూరల్ అధ్యక్షులు, రూరల్ సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

మానకొండూర్, ప్రభాతవార్త :

టీపీసిసి రాష్ట్ర పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధానరహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రచారి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను రాష్ట్ర ప్రభుత్వం నేతలు రాజకీయ లబ్ధికోసం వక్రీకరిస్తూ మాట్లాడడం సరైనది కాదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు రోడ్డు ఎక్కి ధర్నాలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. రైతుల పక్షాన పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి రైతులే గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు రామిడి తిరుపతిరెడ్డి, మీసా సత్యనారాయణ, దేవయ్య, మండల కోఆర్డినేటర్ గసిగంటి సంపత్, మండల నాయకులు రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, కనకం అశోక్, పాంద్రాల రాజేశం, కనకం కుమార్, కోండ్ర సురేష్, రాపాక సుభాష్, వరాల చారి, రమేష్, జిల్లెల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి కేంద్ర ప్రభుత్వం

మానకొండూర్, ప్రభాతవార్త

: బీసీల పక్షపాతి కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రధాని నరేంద్రమోడీ అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లం లింగమూర్తి అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో మానకొండూర్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ మధుబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లం లింగమూర్తి మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలకు జనాబా ప్రాతిపదికన ప్రకారం 70అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్‌చేశారు. బీసీల కులగణనను చేపడితేనే ఆత్మగౌరవంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యధిక ఓట్లు శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. బీసీ కులగణన చేపట్టకుండా బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 52శాతం ఉన్న బీసీలను కేంద్ర ప్రభుత్వం ఒక్కమంత్రి శాఖను ఎందుకు నియమంచడం లేదని ప్రశ్నించారు. 2019 ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపిస్తే దేశవ్యాప్తంగా బీసీలను కులాలవారిగా లెక్కిస్తామని బీజేపీ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ బీసీ కులస్తులను చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణను చేపట్టకుంటే రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీసీల హక్కుల కోసం పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు నెలలో నియోజకవర్గ



స్థాయి బీసీ గర్జన సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్‌పటేల్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అలుస వేణుగోపాల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందునూరి ఆంజనేయులు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గరిక కోటేశ్వర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంపర్తి వికాస్, తెలంగాణ బీసీ యువజన సంఘం మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పల్లె దేవేందర్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ తీర్థల కుమార్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా-రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అందిస్తున్న 24 గంటల విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హేళనగా మాట్లాడిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని లింగన్నపేట, కొత్తపల్లి, రాజేశ్వర్‌రావునగర్ కాలనీ, పెద్దమ్మ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. రేవంత్‌రెడ్డికి వ్యతీరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దాహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నది ఒక కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని రేవంత్ అవహేళనగా మాట్లాడం సరైంది కాదని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని



నారాయణరావు, రైతు బంధు సమితి అధ్యక్షులు ద్యానబోయిన రాజేందర్, మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేని వెంకటి, నాయకులు దయాకర్‌రావు, అక్కపల్లి రాజనర్సింహరెడ్డి, సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, దుబాసి రాజు, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, వహీద్, రెడ్డిమల్ల రాజనర్సులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణం చేపట్టాలని రిలే నిరహారదీక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసులగూడెం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు బుధవారం రిలే నిరహారదీక్ష నిర్వహించారు. ఎనమిది నెలల క్రితం పాత భవనం కూల్చివేసి నూతన భవనం నిర్మిస్తామని చెప్పి ఇప్పటీవరకు నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. నాయకులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, అంబేద్కర్ సంఘ నాయకులు జీడి బాల్‌కుమార్, దోసల ఉపేంద్ర, టేకుమల్ల బాలయ్య, మల్యాల బాల్‌నర్సు, కార్తీక్, దాసరి సత్యం, నిశాంత్, జక్కుల రాజు,



గాదం రాజనర్సు, ప్రేమ్‌కుమార్, ఎర్రోళ్ల బిక్షపతి, మషేష్, రాంచంద్రం, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

మంథని వార్త

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్

మానకొండూర్, ప్రభాతవార్త :



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మానకొండూర్ మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీస్‌కుమార్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లం లింగమూర్తి నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, మానకొండూర్ నియోకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జ్ కాల్వ మధుబాబు, దుబ్బాక రమేష్, జిల్లా, మండల నాయకులకు ముక్కెర సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

చిగురుమామిడి, ప్రభాతవార్త

టీపీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి రైతులను తప్పు ద్రోవ పట్టించే విధంగా చేస్తున్న దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మలకు శవయాత్ర నిర్వహించి దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌లు మాట్లాడుతూ రైతులకు నిరంతర ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేని తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు భవిష్యత్‌లో తగిన బుద్ది చేబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్, మైనారిటీ సెల్, అధ్యక్షులు పొన్నం సంపత్, ఎండీ షాబొద్దిన్, నాయకులు ఠాకూర్ నరేందర్ సింగ్, వంగ కనుకయ్య, పూదరి వేణుగోపాల్, కుతుబుద్దిన్, అందె పర్శరాములు, బోయిని వేణుగోపాల్, అనువోజు బాలకృష్ణచారి, ముస్కుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న చరవాణి అప్పగింత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పోగొట్టుకున్న చరవాణిని ఎస్సై బాధితునికి అప్పగించిన సంఘటన బుధవారం గం బీ రావుపేట మండల కేంద్రంలో చొటుచేసుకుంది. మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన అబ్దుల్ రహీం పదిహేను రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తూ తన చరవాణి పోగొట్టు కున్నాడు. త క్ష ణం ఐఎంఈఐ నంబర్‌తో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తదానంతరం బాధితుడు ఇచ్చిన ఐఎంఈఐ ఆధారంతో సిఐఈఆర్‌ఎఫ్ విధానం ద్వారా




పోగొట్టుకున్న చరవాణిని పోలీసులు కనిపెట్టి బాధితునికి అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ చరవాణిలు పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ తక్షణం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సిఐఈఆర్‌ఎఫ్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి చరవాణిలు ఆయా వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చరవాణిని అందించిన ఎస్సైకి బాధితుడు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల పక్షపాతి కెసిఆర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రైతుల పక్షపాతి సిఎం కెసిఆర్ అని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉచిత విద్యుత్ అవసరం లేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనంచేసిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,రైతులు,పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ 3 గంటలు కరెంటు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులనుగోస పెట్టాలని చూస్తున్నారు.రైతులను పొట్టన పెట్టుకోవాలనే నైజం నేడు బయట పడిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరంకు కూడా నీరు పారలేదని అనే వారికి ఒక్క తూము పెట్టి అంతర్గాం చెరువు నుండి చుట్టూ ప్రాంతాల చెరువులు జలకల సంతరించుకున్న జగిత్యాల నియోజకవర్గంలో మీకు కండ్లు కనిపిస్తలేదా అని ప్రశ్నించారు.బిజెపి కాంగ్రెస్



ఇద్దరు దొంగలే దొంగ బాండ్ పేపర్‌తో ఎంపిగా గెలిచిన అర్వింద్ నియోజకవర్గానికి పసుపు రైతులకు ఎం చేశాడో చెప్పాలని అన్నారు.తెలంగాణ ప్రజలే నా కుటుంబం అని చాటి చెప్పిన నాయకుడు కెసిఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మడేలేశ్వరా స్వామి,వీరమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో శ్రీ మడేలేశ్వరా స్వామి,వీరమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి బోనం ఎత్తిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్,పట్టణ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

## రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా-రాస్తారోకో నిర్వహించి అనంతరం మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ఎన్ఆర్ఐలు అడిగిన ముఖాముఖి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ చేతిలో ఏ విధంగా అప్పుల పాలవుతుందో వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 90 శాతం మంది సన్నకారు, చిన్నకారు రైతులున్నారని వారికి 7 గంటల విద్యుత్ సరిపోతుందని కెసిఆర్ రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పినప్పటికి అది అచరణలో లేదని తెలుపడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి మాటలు వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల విద్యుత్ ఇవ్వదని బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డిపై లేనిపోని నిందలు మోపి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. ఇటీవల వడగండ్ల వాన కురిసి రైతులు నష్టపోతే ఎకరాకు 10 వేలు నష్టపరిహారం చెల్లిస్తానని మొసలి కన్నీరుకార్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటివరకు రైతులకు పరిహారం చెల్లించలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డిపై ఏలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పాపగారి రాజు, నాయకులు ఒరుగంటి నర్సింహులు, మేడ భాస్కర్, రాజబోయిన లచ్చయ్య, ప్రభాకర్, యాదుల్లా, అప్సర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీపీఆర్ విధానంపై అవగాహన

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సీపీఆర్ విధానంపై గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విలేజ్ రెస్క్యూ టీం ఏర్పాటు చేయగా ఎస్పై మహేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అకస్మాత్తుగా గుండెపోటు ఏర్పడితే తక్షణం తీసుకోవల్సిన జాగ్రత్తలపై వైద్యాదికారి వేణుగోపాల్‌రెడ్డి క్లుప్తంగా వివరించారు. ప్రమాధం జరిగినప్పుడు ఫస్ట్ ఎడ్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌రెడ్డి, ఆస్పత్రి సూపరిన్‌డెంట్ శ్రీనివాస్, వైద్యాదికారులు శ్రీనివాస్‌రావు, స్రుజన్, శ్రీవత్సవ్, సీహెచ్ఓ రమేష్, ఎంఎన్ఓ అంజయ్యలతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో నష్టపోయిన వారికి ఏడాది దాటినా పరిహారం అందించరా

*మంథని - ప్రభాతవార్త*

మంథని నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వరదలు వచ్చి రైతుల పంటపొలాలు, అనేకమంది ఇండ్లలోని వరదనీరు చొచ్చుకవచ్చి కోట్లల్లో నష్టం వాటిల్లి సంవత్సరం పూర్తి అయినను నేటికి భాదితులకు పరిహారం చెల్లించకపోవటం అధికార, ప్రతిపక్షపార్టీ నాయకుల నిర్ల క్ష్యానికి నిదర్శనమని బిజెపి పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు చెవిలోపూవులు పెట్టుకోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం జూలై 12వ తేదిన ఆకాల వర్షంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ మూలంగా మంథని నియోజకవర్గంలోని గొదావరినది పరివాహక, మానేరునది పరివాహక ప్రాంతాల్లోని లక్షల ఎకరాల్లో పంటనష్టం కావటంతో పాటు మంథని పట్టణంలోని సగానికిపైగా వార్డులు నీటమునిగి పోయాయని వారుపేర్కొన్నారు. అనేక మంది ఇండ్లు కూలిపోయాయిన చాలామంది ఇంటిగోడలు పడిపోయాయని ఇండ్లలోకి నీరు వెళ్లి విలువైన వస్తువులను నష్టపోయారని వారు పేర్కొన్నారు. వరదల్లో నష్టపోయిన వారికి పంటలు కోల్పొపయిన వారికి రూ.10వేల నష్టపరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి భధ్రాచలంలో ప్రకటించినను నేటికి అవి భాదితులకు రాలేదన్నారు. పరిహారం భాదితులకు అందించటంలో అధికార బిఆర్ఎస్ ఇంఛార్జీ జడ్పీచైర్మన్ పుట్ట మధు, ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పూర్తిగా విఫలమైయ్యారని నియోజకవర్గం ప్రజల చెవిలో పూవులు పెట్టారని వారు ఎద్దేవ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలకు మాయమాటలు చెపి ్ప ఓట్లు వేయించుకోవాలనే ఆలోచనలోఉన్నారని వారు అన్నారు. అధికారంలో ఉన్న ఇద్దరు నాయకులు వరదల సమయంలో




మంథని ప్రజలను పట్టించుకోలేదని కాగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి వరదల సమయంలో ప్రజాక్షేత్రంలో ఉండి వరదల్లో నష్టపోయిన వారికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థికంగా ఆదుకునా ్నడని వారు తెలిపారు. ఇప్పటికై ప్రభుత్వ అధికారులు స్పందించి వదరల్లో నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్‌చేశారు. ప్రస్తుతం మంథనిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపైన ఒకరు ఆరోపణలు చేసుకోవటమే కాని ప్రజాసమస ్యలను పట్టించుకోవటం లేదని అందుచేత వచ్చే ఎన్నికల్లో వీరి ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీ అభ్యర్తి సునీల్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఎడ్ల సదాశివ్, రేపాక శంకర్, కాసిపేట సంతోష్, బూడిద రాజు, ఎడ్ల సాగర్,వేల్పుల సత్యం, బుర్ర రాజగౌడ్, గడ్డం రాజూయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామసేవాసదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణంలోని శ్రీ సీతారామసేవాసదన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర ్గంలోని పలు మండలాలోని 80 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.2లక్షల విలువ చేసే నోట్‌పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. బుధవారం పట్టణంలోని సీతారామా సేవా సదన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమంలో నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. మంథని, ముత్తారం, మల్హర్, రామగిరి మండలాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత 80 పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయటంతో పాటు మంథని మండలంలోని 6నుండి 10వ తరగతి చదువుతు ఉత్తమ ప్రతిభ కనభరి ్చన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహ బహుమతి అందించారు. అదేవిధంగా శ్రీ గౌతమేశ్వర చారిటబుల్ ట్రస్టు మంథని వారు కీ॥శే॥ రాధారపు గోవిందరావు ఆయన సతీమణి జయప్రద స్మారకంగా విద్యా దత్తత పథకం కింద 6గురు పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవాసదన్ అధ్యక్షుడు కెవిఎల్ఎన్ హరిబాబు, కొల్లారపు శ్రీనివాస్, దుద్దిళ్ల గణపతి, పల్లి ప్రహ్లాద్, నల్గొండ హరి, అష్టధని గంగాధర్, మహావాది మురళి, టక్కేగారి రాధాకిష్ణ,, చిలప్పగారి అనురాగ్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహా దీక్షలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి

*మంథని - ప్రభాతవార్త*

ఏఐసిసి అగ్రనేత రాహూల్‌గాంధీపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రాజకీయ కక్షసాధింప చర్యలను నిరసిస్తూ బుధవారం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు గాంధీభవన్ వద్ద సత్యాగ్రహదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సత్యాగ్రహా మౌన దీక్ష అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తప్పుడు కేసులతో గాంధీకుటుంబంపైన రాజకీయంగా కక్షసాధింపు చర్యలు చేపట్టుతుందని దేశ్యాస్తంగా బిజెపికి ఎదురుగాలి వీస్తుందని ప్రజలు బిజెపి వైఖరిని గమనిస్తున్నారని ఆయన



అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని రాహూల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని ఆయన అన్నారు. ఈ సత్యాగ్రహా దీక్షలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకంలో ట్రాన్స్ జెండర్లకు ప్రాధాన్యత

**- ట్రాన్స్ జెండర్లు ఓటరు గుర్తింపు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**





**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా ప్రభుత్వపరంగా పూర్తి సహకారాన్ని అందిస్తానని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని క్రిస్టీయన్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వ మహిళా సహకార అభివృద్ధి సంస్థ వారి మహిళా ఉద్యోగినుల వసతి గృహములో ట్రాన్స్ జెండర్లు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ట్రాన్స్ జెండర్లందరూ గౌరవప్రదంగా జీవించాలని, అందుకు కావలసిన పూర్తి సహకారాన్ని అందిస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. అదే విధంగా ట్రాన్స్ జెండర్లందరూ ఎంతో విలువైన ఓటు హక్కును కలిగి ఉండాలని, అందుకు ప్రతి ఒక్కరు ఫామ్ 6 ఫారం ద్వారా వారి దరఖాస్తులను తహసిల్దార్కు అందజేయాలని తెలిపారు. అదేవిధంగా వారికి వెంటనే ఓటరు గుర్తింపు కార్డులను అందించడంలో అధికారులు తక్షణ చర్యలకు పునుకోవాలని సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులతో పాటు ఆధార్, ట్రాన్స్ జెండర్ ఐటి కార్డులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు, బీసీ ఋణాలు వంటి పథకాలతో పాటు కమ్యూనిటీ పరంగా అమలు చేసే ప్రతి పథకంలోనూ ట్రాన్స్ జెండర్లకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్వయంఉపాధిలో భాగంగా కుట్టుమిషన్ల కొరకు పలువురు కలెక్టర్కు దరఖాస్తును సమర్పించగా డిఆర్డిఓ ద్వారా వెంటనే అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వసతి గృహ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ సంధ్యారాణి, తహసిల్దార్ సుధాకర్, జిల్లా మేనేజర్ జి.సునంద, సఖి కోఆర్డినేటర్ లక్ష్మీ, ట్రాన్స్ జెండర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో కరీంనగర్ జిల్లాను ముందు వరుసలో ఉంచండి

**- అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షన్ 2023 పోటీలలో కరీంనగర్ జిల్లాను జాతీయ స్థాయిలో ముందుండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జడ్పీ సీఈఓ ప్రియాంక పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఎంపీడీఓలకు పిలుపునిచ్చారు. బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్పై రాష్ట్ర స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఆమె జడ్పీ సీఈఓతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురేష్, ఇఫ్సాస్ సంస్థ ప్రతినిధి వివేక్, స్వచ్ఛ సర్వేక్షన్ ఆన్లైన్, ఆఫ్లైన్ పరిశీలన వివరాలను వివరించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, ఎంపీడీఓలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా ఇప్పటికే దేశంలోనే 5 స్టార్ రేటింగ్తో ముందు వరుసలో ఉందని తెలియజేశారు. ప్రతి గ్రామపంచాయతీలో తాడి పొడి చెత్త వేరు చేయుట, కలెక్షన్, షెడ్ వినియోగము ఎరువుల తయారీ, ప్లాస్టిక్ తగ్గింపు, మరుగుదొడ్ల వినియోగం, చేతుల పరిశుభ్రత అన్ని సంస్థలతో మరుగుదొడ్ల సౌకర్యం, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర విషయాలపై వివరిస్తూ ఎంపీడీఓలు, ఎంపీఓలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సంపూర్ణ పారిశుద్ధ్యం-సమగ్ర ఆరోగ్యానికి నాంది అని తెలియజేస్తూ జూలై 15 నుండి ఆగస్టు 15 జరిగే స్వచ్ఛత- పరిశీలన(స్వచ్ఛ సర్వేక్షన్) సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రియాంక, డిఆర్డిఏ శ్రీలత, డిపిఓ వీరా బుచ్చయ్య, డిఎల్పిఓ కిషన్, లతా, యూనిసెఫ్ సమన్వయ కర్త కిషన్ స్వామి, ఎస్బిఎం రమేష్, వేణు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆటలలో గెలుపు ఓటములు సహజం

**- అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆటలలో గెలుపు ఓటములు సహజమని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మంద మకరంద్ పేర్కొన్నారు.జగిత్యాల భారత ప్రభుత్వం క్రీడలు,యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఆదేశాల మేరకు నెహ్రూ యువకేంద్ర జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం స్వామి వివేకానంద మిని ఇండోర్ స్టేడియం గొల్లపల్లి రోడ్ జగిత్యాలలో నిర్వహించబడింది.ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మంద మకరంద్ మాట్లాడుతూ భారత దేశం స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదీక అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి యువ ఉత్సవ్ వేడుకలు చేసుకుంటున్నామని,ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోటీలు నెహ్రూ యువకేంద్ర జగిత్యాల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని,ఈ పోటీలలో పాల్గొంటున్న యువతి యువకులకు అభినందనలు తెలియజేశారు.ప్రపంచంలోనే భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని అన్నారు.ప్రపచంలోనే అత్యధిక యువత కలిగిన దేశమని యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యపడుతుందని అన్నారు.నేటి యువకులు మంచి విద్యతో పాటు ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సంగీతం యోగా లాంటి అంశాలలో కూడా పాల్గొన్నారని అన్నారు.నేటి యువత క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడితే అనుకున్నది సాధించి వారి కుటుంబానికి దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు.ఈ యువ ఉత్సవ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ మంద మకరంద్ వివిధ పోటీల్లో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ,తృతీయ అభ్యర్థులకు సర్టిఫికేట్స్ మెమోంటోలు,నగదు బహుమతులను అందజేసినారు.యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జగిత్యాల జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్రాంబాబు,జిల్లా యువజన ఉత్సవాల గురించి వివరించారు.అదే మాదిరిగా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి బసవపత్రి రవీంధర్,వందన సమర్పణ చేసినారు.ఈ కార్యక్రమంలో 15 మంది వివిధ పోటీలకు సంబంధించిన జడ్జిలు, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి క్యాడేట్స్,ఎన్వైకె వాలంటీర్స్,300 మంది విద్యార్థిని, విద్యార్థులు యువతి యువకులు పాల్గొనడం జరిగింది.



# నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

**- ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి సైనా జైస్వాల్ అన్నారు.నృసింహ స్వామి దేవాలయాన్ని ఆమె తన కుటుంబ సభ్యులతో బుధవారం దర్శించుకున్నారు. అర్చకులు వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని వారికి అందించారు.దర్శనం అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు.భవిష్యత్తులో సైతం నృసింహాలయాన్ని మళ్లీ దర్శించుకుంటామని పేర్కొన్నారు. కార్య క్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యాధికారి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం రోజున కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్రావు ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయుల బయోమెట్రిక్ కు సంబంధించిన జూన్ 12నుండి జూలై 12వ తేదీ వరకు ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల హాజరు రిజిష్టర్లను కూడా తనిఖీ చేసి ఆలస్యంగా వచ్చే, ఎక్కువ రోజుల పాఠశాలకు హాజరు కాని విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పాఠ్యాంశాల సిలబస్ పూర్తి చేసి చదువులో వెనకబడిన విద్యార్థులకు పున:శ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అసైన్మెంట్స్ ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ, విద్యార్థి ప్రగతి నివేదికల పురోగతిని సమీక్షించాలని, పఠనోత్సవంపై విద్యాధికారి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునిగంటి శోభారాణి, ఉపాధ్యాయలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం పూర్తిగా అప్రజాస్వామికం

**- ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం పూర్తిగా అప్రజాస్వామికమని రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. దేశంలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు నిరసనగా జనక్ ప్రసాద్ నాయకత్వంలో సత్యాగ్రహ దీక్షను గోదావరిఖనిలోనిజనక్ భవన్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యత్వం రద్దు పూర్తిగా చట్టవిరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యం పూర్తిగా కూని చేయబడిందని ఆరోపించారు. ఆనాడు పార్లమెంట్ నిండు సభలో తమ నాయకురాలు రేణుకా చౌదరీని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శూర్పణఖ అని అనలేదా అని, దానికి ప్రధాన మంత్రికి ఏం శిక్ష వేయాలో బిజెపి నాయకత్వం తెలుపాలని అన్నారు. భారత దేశ ప్రజలు అంతా గమనిస్తున్నారని ఆరోపించారు. మధ్య ప్రదేశ్రాష్ట్రంలోని భోపాల్ ఎంపీ ప్రజ్ఞసింఘ్ సాధ్వీ మహాత్మ గాంధీని దేశ ద్రోహి అని కించపర్చి, గాడ్సేను దేశ భక్తుడిగా కొనియాడిన ఆ ఎంపీకి ఏం శిక్ష వేయాలో బిజెపి నాయకత్వం తెలుపాలని అన్నారు. ఇవన్ని కాకుండా దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, సదా నందం, ఆరెపల్లి శ్రీనివాస్, బూర జగన్మోహన్, నీరటి సాగర్, గడ్డం వెంకటేశ్వర్లు, తాటి రాజయ్య, అల్లా వుద్దీన్, దేవాచారి, గణప తి, దామోదర్, ఆంజ నేయులు, చంద్రారెడ్డి, వెల్తురు సత్య నారాయణ, కుమార స్వామి తదితరులున్నారు.

